- నామినేటెడ్‌తో పాటు డీసీసీ పదవుల భర్తీకి కసరత్తు
- జిల్లా స్థాయి నామినేటెడ్ పదవుల భర్తీకి సైతం సన్నాహాలు
- డీసీసీ అధ్యక్షులుగా ఎమ్మెల్యేలకే అధిష్ఠానం అవకాశం
- సీనియర్లు, కీలక నేతల చేతుల్లోకి వెళ్లనున్న డీసీసీ పగ్గాలు
- రాష్ట్ర కాంగ్రెస్ కమిటీలో చోటు కోసం నేతలు ప్రయత్నాలు
- మంత్రివర్గ విస్తరణపై ఎమ్మెల్యేల ఆశలు
- ఈ నెలఖారులోగా కీలక పదవుల్లో నియామకాలపై టీపీసీసీ దృష్టి
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉత్కంఠగా మారిన పదవుల కేటాయింపు






# ఆశల పల్లకీలో..

కాంగ్రెస్ పార్టీలో మొదలైన పదవుల పందేరం

వివరాలు : 7 లో..

ఎన్నాళ్లో వేచిన సమయం.. నేడు దరికి వస్తున్న సందర్భంలో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలెత్తుతోంది. పదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఇటీవలే ఏడాది పాలన పూర్తి చేసుకుంది. ఈ క్రమంలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల సమయంలో సీటు ఆశించి భంగపడ్డ నేతలు, జిల్లా స్థాయిలో పార్టీని ఏళ్లతరబడి పట్టుకుని కష్టించిన కార్యకర్తలకు అధిష్ఠానం తీపి కబురు చెప్పింది. త్వరలో రాష్ట్రంలో నామినేటెడ్‌తో పాటు పార్టీ పదవులు కేటాయింపు ఉంటుందని ప్రకటించింది. దీంతో నేతల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఈ మేరకు రాష్ట్ర, జిల్లాస్థాయి నేతలు పదవుల కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. తమ తమ గాడ్‌ఫాదర్ల ద్వారా అధిష్ఠానానికి విజ్ఞప్తులు చేస్తున్నారు. ఇదిలా వుంటే డీసీసీ పదవులను జిల్లాలోని శాసనసభ్యులకే ఇవ్వాలని పార్టీ సూత్రప్రాయంగా నిర్ణయించిన నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆరు డీసీసీలు ఏఏ ఎమ్మెల్యేలకు కేటాయిస్తారనే చర్చ తీవ్రంగా నడుస్తోంది. కొన్ని జిల్లాల్లో ఎమ్మెల్యేలు డీసీసీ పదవులను తీసుకునేందుకు సుముఖంగా లేరని తెలుస్తున్న క్రమంలో ఇంకా ఎవరికి ఆ పదవులు లభిస్తాయనేది ఉత్కంఠగా మారింది. అలాగే మంత్రివర్గ విస్తరణపై కూడా ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు తీవ్రంగా ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లా నుంచి మంత్రులుగా కొండా సురేఖ, దనసరి అనసూయ ఉన్న నేపథ్యంలో మరో మంత్రి పదవి కోసం ఎమ్మెల్యేలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇక నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే, ఎంపీ సీటు ఆశించి.. సమీకరణాల్లో కోల్పోయిన నేతలు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టులపై కన్నేశారు. ఈ మేరకు ఆయా ఎమ్మెల్యేల ద్వారా సిఫారసు చేసుకుంటున్నారు. లేదంటే టీపీసీసీ పదవుల్లోనైనా అవకాశం కల్పించాలని కోరుకుంటు న్నారు. కాగా, ఈ నెలాఖరులోగా పదువులను భర్తీ చేసేందుకు అధిష్ఠానంగా ప్రయత్నిస్తుండగా.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎవరికి నామినేటెడ్, పార్టీ పదవులు వస్తాయనేది ఉత్కంఠగా మారింది.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్



లలితా జ్యువెల్లరీ షోరూమ్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మేయర్ సుధారాణి

## వ్యాపార కేంద్రంగా వరంగల్

- హైదరాబాద్ తరహాలో అన్ని వసతులు
- వరంగల్ ఎంపీ కడియం కావ్య
- హనుమకొండలో లలితా జువెల్లరీ షోరూమ్ ప్రారంభం

7




మానుకోటలో ర్యాలీ నిర్వహిస్తున్న ఏఐకేఎంఎస్ నేతలు

## సంక్షోభంలో రైతాంగం

- కనీస మద్దతు ధర చట్టం చేయాలి
- ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షుడు వెంకట్రామయ్య

6

## బేరాలు కుదిరాయి..

- ఉపాధ్యాయుల పరస్పర బదిలీల్లో బయటపడుతున్న లీలలు
- ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 332 దరఖాస్తులు
- కాసుల కోసం మరో పదిరోజుల్లో రిటైర్డ్ అవుతున్న వారి కక్కుర్తి
- చేతులు మారనున్న సుమారు రూ.50 కోట్లు

7

## నేటి గ్రీవెన్స్ సెల్ రద్దు

8

# వైద్యులు సేవా దృక్పథంతో పనిచేయాలి

- పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి సీతక్క
- గంగారంలో మెగా వైద్యశిబిరం

గంగారం, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : వైద్యులు ఏజెన్సీ ప్రాంతంలో సేవా దృక్పథంతో పని చేయాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖమంత్రి సీతక్క అన్నారు. గంగారం మండల కేంద్రంలోని గిరిజన బాలికల వసతిగృహంలో ఆదివారం ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్‌కేకన్ నేతృత్వంలో నిర్వహించిన మెగా వైద్యశిబిరాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఏర్పాటైన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు సకాలంలో వైద్యం అందించి, వారి ప్రాణాలను కాపాడేశక్తి ఒక వైద్యులకు మాత్రమే ఉందని అన్నారు. అలాంటి వైద్యులు ఏజెన్సీ వాసులు రోగాన పడితే వారితో వ్యాపారం చేయకుండా సేవా దృక్పథంతో సేవలందించాలని కోరారు. అప్పుడే వైద్యులను ఆదివాసీలకు కనిపించే దేవుడవుతారని అన్నారు. మారుమూల ఏజెన్సీల వాసుల రోగాలను దృష్టిలో పెట్టుకుని పట్టణ ప్రాంత వైద్యులతో వైద్యశిబిరాన్ని జిల్లా ఎస్పీ ఏర్పాటు చేయడాన్ని మంత్రి అభినందించారు. యువత వ్యసనాలకు



మెగా వైద్య శిబిరంలో మాట్లాడుతున్న సీతక్క

బానిస కాకుండా ఉండాలని అన్నారు. అనంతరం 300 మంది రోగులకు ఉచితంగా రగ్గులను, క్రీడాకారులకు 10 వాలీబాల్ కిట్లను పంపిణీ చేసి వైద్య శిబిరంలో ఏర్పాట్లను ఆమె పరిశీలించారు.

### పోటెత్తిన గిరిజనులు..

ఏజెన్సీ ప్రాంతంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యశిబిరానికి గంగారం, కొత్తగూడ మండలాల నుంచి ఆదివాసీ గిరిజనులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. దీంతో వైద్యశిబిరం నిర్వహించే వసతి గృహం ఆవరణ రోగులతో పోటెత్తింది. ఉదయం ఆరు



వైద్య శిబిరానికి వచ్చిన గిరిజనులు

గంటల నుంచే గంగారంలోని మారుమూల గ్రామాల నుంచి ఎస్ఐ రవికుమార్ వాహనాల్లో రోగులను వైద్య శిబిరాన్ని తరలించారు. ఈ వైద్యశిబిరానికి మహబూబాబాద్, నర్సంపేట, వరంగల్ పట్టణ ప్రాంతాల నుంచి ప్రత్యేక వైద్యులు వచ్చి, వారిసేవలను అందించారు. అధిక సంఖ్యలో రోగులు ఈ శిబిరాన్ని హాజరు కావడంతో మందుల కొరత ఏర్పడింది. దీంతో మంత్రి సీతక్క స్పందించి రోగులకు ఆశాకార్యకర్తల ద్వారా ఇంటికి మందులను పంపిణీ చేయించాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు.డీఎస్పీ తిరుపతిరావు, గూడూరు సీఐ బాబూరావు, జిల్లా వైద్యాధి కారి మురళీధర్, కోమట్లగూడెం, గంగారం పీహెచ్‌సీ వైద్యాధికారులు సాయినాథ్, ప్రత్యూష, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్స్ బృందం పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో ముఖ్య భూమిక
- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్



తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద మాట్లాడుతున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్

మహబూబాబాద్ టౌన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : స్వరాష్ట్రం కోసం పోరాడిన తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టీయూఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మహబూబాబాద్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో 'తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ యాత్ర'ను ఆదివారం నిర్వహించారు. అనంతారం శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం నుంచి జిల్లా కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలుంచి, ఉద్యమంలో అసువులు భాసిన వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం మానుకోట పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్ ధరంసోత్ నారాయణసింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని అందించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం తెలంగాణ ఉద్యమకారులు ముఖ్యభూమిక పోషించారని చెప్పారు. ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని వేసి గుర్తింపు కార్డు ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో వారికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్యమకారులు మద్దతు ఇవ్వాలంటే వారికి న్యాయం చేయాలన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఊతమిచ్చిన మానుకోట గడ్డపై 33 జిల్లాల ఉద్యమకారులతో ఆత్మగౌరవ యాత్ర చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు డాక్టర్ జగదీశ్వర్, పీవీ. కృష్ణారావు, కమ్మగాని కృష్ణమూర్తి, శంతన్‌రామారాజు, జ్యోతిరెడ్డి, జానకి, శ్రీనివాస్, ముద్దసాని వెంకటేశ్వర్లు, రజనికాంత్, గుగులోతు దస్రూనాయక్, చాగంటి కిషన్, గుంజె హన్మంతు, సంకెపల్లి శ్రీనివాసరెడ్డి, ఇనుగుర్తి సుధాకర్, జి.బాలరాజు, చిత్తారి సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# చివరాంకానికి సర్వే

- జిల్లాలోని 270 గ్రామాల్లో పూర్తి
- సాగుకు యోగ్యం కానీ భూములు 6,852 ఎకరాలు గుర్తింపు



గూడూరులో సంక్షేమ పథకాల సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ (ఫైల్)

మహబూబాబాద్ అగ్రికల్చర్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వే ఆదివారం సాయంత్రం వరకు 270 గ్రామాల్లో దాదాపు పూర్తి అయింది. కేవలం నాలుగైదు గ్రామాల్లో పాక్షికంగా సర్వే మిగిలిపోయింది. రైతు భరోసా పాటు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, సంక్షేమ పథకాలను వ్యవసాయ, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారుల బృందాలు ఈ నెల 16వ తేదీన నుంచి సర్వే చేపట్టింది. 19 వరకు పూర్తి చేయాలని, ఒకవేళ పాక్షికంగా ఉంటే 20 వరకు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఆదివారం సాయంత్రం వరకు 6,852.23 ఎకరాలు సాగుకు యోగ్యం కానీ భూములని అధికారులు తేల్చారు.

### సర్వే ఇలా..

మహబూబాబాద్ జిల్లాలో 288 రెవెన్యూ గ్రామాలు ఉండగా, అందులో 18 రెవెన్యూ గ్రామాలు ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నాయి. ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు కలిగి ఉన్న భూములు ఉన్నాయి. దాంతో 270 రెవెన్యూ గ్రామాలకే వ్యవసాయశాఖ అధికారులు లెక్కలు తీసుకున్నట్లు తెలుస్తోంది. 270 గ్రామాలను ఆదివారం సాయంత్రం వరకు సర్వే చేపట్టారు. అందులో నాలుగైదు పెద్దగ్రామాలు ఉండడంతో కొంత భాగం మిగిలిపోయింది. వాటిని సోమవారం సాయంత్రం వరకు సర్వే చేయనున్నట్లు తెలుస్తోంది.

### వివరాలు ఇలా..

జిల్లాలో 3,69,859.65 ఎకరాలు సాగు భూమిని వ్యవసాయశాఖ గుర్తించింది. అందులో ఇళ్లు, కాలనీగా మారిన అన్నిరకాల భూములు 669.27 ఎకరాలు ఉందని గుర్తించారు. రియల్ ఎస్టేట్, లేఅవుట్‌లు, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలు, గోదాంలు, మైనింగ్‌లకు వినియోగిస్తున్న భూములు 2,678.32 ఎకరాలు ఉండగా, ప్రభుత్వం సేకరించిన అన్నిరకాల భూములు262.48 ఎకరాలు ఉందని గుర్తించారు. రాళ్లు, రప్పలు, గుట్టలతో నిండిసాగుకు అనువుగా లేని భూములు 2,981.80 ఎకరాలుగా, 260.36 ఎకరాలు ఇతర భూములను గుర్తించారు. వెరసి 6,852.23 ఎకరాలుగా గుర్తించారు. ఈ సర్వేతో జిల్లాలోని పలు గ్రానైట్ క్వారీలు, కంకర మిల్లులు, లేఅవుట్ చేసి అమ్ముకున్న భూములకు, ఇళ్లు కట్టిన కాలనీలకు, కోళ్లఫాంలు, రోడ్లకు పోయిన భూములకూ రైతు బంధు ఇచ్చినట్లు తేలింది.

# అభివృద్ధి అంతంతే..!

తొర్రూరు, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : మునిసిపాలిటీ పాలకవర్గ పదవీకాలం మరో వారంలో ముగియనుంది. అయితే ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని తొర్రూరు పట్టణ ప్రజలు తీవ్ర నిరాశలో ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో నూతనంగా ఏర్పాటు చేసిన మునిసిపాలిటీల అభివృద్ధికి మొదట్లో నిధులు కేటాయించారు. కానీ, 2023 నుంచి పట్టణ ప్రగతి నిధులు రాకపోవడంతో అభివృద్ధి పూర్తిస్థాయిలో జరగలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా మునిసిపాలిటీలకు ఇవ్వాల్సిన నిధులు మంజూరు చేయలేదు. మునిసిపాలిటీల్లో మళ్లీ పోటీలు చేయాలనే కౌన్సిలర్‌లు వార్డుల్లో తిరుగుతూ సమస్యలు పరిష్కరించడం వంటివి చేస్తున్నారు. పోటీ ఆలోచనలో లేని వారు వార్డులను గాలికి వదిలేశారు.

పెద్ద చెరువు వద్ద పిల్లర్ల దశలో ఆగిపోయిన ట్యాంక్ బండ్ నిర్మాణం



- 26న ముగియనున్న మునిసిపల్ పాలకవర్గ పదవీకాలం
- తొర్రూరులో ఆశించిన మేర జరగని ప్రగతి
- తీవ్ర నిరాశలో పట్టణ ప్రజలు

రూ.70 కోట్ల నిధులు మంజూరు..

గత ప్రభుత్వ హయాంలో మునిసిపాలిటీ అభివృద్ధి కోసం ఎస్‌డీఎఫ్, టీయూఎఫ్ఐడీసీల నుంచి మూడు విడతలుగా రూ.70 కోట్ల నిధులు మంజూరయ్యాయి. వాటిలో డివైడర్లు, సెంట్రల్ లైటింగ్, అంతర్గత రోడ్లు, మోడల్ మార్కెట్, చిల్డ్రన్స్ పార్కు, కమ్యూనిటీ హాల్స్ కొన్ని నిర్మాణమయ్యాయి. రూ.50 కోట్ల మేరకే నిధులు రాగా, మిగతా రూ.20 కోట్ల నిధులు పూర్తి స్థాయిలో మంజూరు కాకపోవడంతో పనులు పెండింగ్‌లో పడ్డాయి. మునిసిపాలిటీ పరిధిలో సుమారు 6,990 నిర్మితమైన ఇండ్లు ఉండగా, నూతన ఇండ్ల పర్మిషన్ల కోసం టౌన్ ప్లానింగ్ అధికారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, మామూళ్లు తీసుకుంటూ అనధికార పర్మిషన్లు ఇస్తున్నారని అతడిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని కౌన్సిల్ తీర్మానం చేశారు.

### అసంపూర్తిగా పనులు..

ప్రధానంగా తొర్రూరు పట్టణంలో మన గ్రోమోర్ నుంచి పాల కేంద్రం వరకు డివైడర్, సెంట్రల్ లైటింగ్, మునిసిపాలిటీ నూతన భవనం, ఆడిటోరియం, పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా మార్చే పనులు మిగిలిపోయాయి. పట్టణ ప్రజల సౌకర్యం కోసం, ఆహ్లాదం కోసం మినీ ట్యాంక్ బండ్, మునిసిపాలిటీ భవనం ఏర్పాటైతే సౌకర్యంగా ఉండేది. పట్టణంలోని వివిధ వార్డుల్లో సీసీ రోడ్లు పూర్తిస్థాయిలో నిర్మాణం చేయలేదు. కొన్ని వార్డుల్లో కంకర పోసి వదిలేశారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మినీ ట్యాంక్ బండ్ పనులు సంబంధిత కాంట్రాక్టర్ సగంలో వదిలేసి వెళ్లడంతో ఇరిగేషన్ అధికారులు తిరిగి టెండర్ పిలవకపోవడంతో పనులు నిలిచిపోయాయి. ఐదేళ్లుగా డంపింగ్ యార్డు సమస్య తీవ్రంగా ఉంది. కానీ, పాలకవర్గం ఆసమస్యను పరిష్కరించ లేదు. నేటికీ చెత్త తరలింపు పట్టణ శివారు ప్రాంతాలకే తరలిస్తున్నారు. ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో అంగడి ప్రాంతంలో

మిగతా 8వ పేజీలో...



## అదనపు కలెక్టర్లకు గురుకులాల బాధ్యత

- బాలికల గురుకులాలకు మహిళా ఐఏఎస్ అధికారులు

ఇక తరుచూ ఆకస్మిక తనిఖీలు

6

## అదనపు కలెక్టర్లకు గురుకులాల బాధ్యత

- ఇక తరచూ ఆకస్మిక తనిఖీలు
- బాలికల గురుకులాలకు మహిళా ఐఏఎస్ అధికారులు

హనుమకొండ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): గురుకులాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు, వాటి పర్యవేక్షణ బాధ్యతలను అదనపు కలెక్టర్ల (స్థానిక సంస్థలు)కు ప్రభుత్వం అప్పగించింది. గతంలో నెలలో ఒకరోజు గురుకులాల్లో జిల్లా కలెక్టర్లు బస చేయాలని ఆదేశించిన ప్రభుత్వం.. వారికి పనిభారం పెరగడంతో ఆ బాధ్యతలను అదనపు కలెక్టర్లకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో గురుకుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం అవుతాయని తల్లిదండ్రులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. జాయింట్ కలెక్టర్లు తమ పరిధిలో ఉన్న గురుకులాలను ఆకస్మికంగా తనిఖీలు చేస్తారు. రాత్రి పూట అక్కడే బస చేస్తారు. ఆ సమయంలో విద్యార్థులు చదువులు, మౌలిక వసతులను పరిశీలిస్తా రు. వసతి గృహం పరిసరాలు, పారిశుధ్యం, తాగునీరు, విద్యార్థుల సంరక్షణ, విద్యు త్, వంట గదులు, మెనూ, సరుకుల నిల్వ తదితర అంశాలపై ప్రధానంగా దృష్టి పెడతారు. వారితో కలిసి భోజనం చేస్తారు. చిన్నారులు ఇబ్బందులు పడకుండా అన్నిరకాల సౌకర్యాలు కల్పించేలా అధికారులను ఆదేశిస్తారు. గురుకులాల్లోని సమ స్యలపై కలెక్టర్లకు నివేదికలు సమర్పిస్తారు.

### తరచూ విద్యార్థులకు అస్వస్థత

ఇటీవల పలు గురుకులాల్లో కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్న సంఘటనలు ఉన్నాయి. ఈ సంఘటనలతో గురుకులంలో చదువుకుంటున్న విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. నాణ్యమైన ఆహారం పెట్టకపోవడం, ప్రభుత్వం నిర్దేశించిన మెనూను పాటించకపోవడం, అన్నంలో పురుగులు ఉండడం, రుచిలేని కూరలు వడ్డించడం తదితర కారణాల వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నట్టు ఫిర్యాదులు ఉన్నాయి. విద్యార్థులు బయట ఆహారం తినడం కూడా ఒక కారణంగా చెబుతున్నారు. దీనిని సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం.. ఇక నుంచి గురుకులాలను క్రమం తప్పకుండా తనిఖీలుచేసే బాధ్యతను అదనపు కలెక్టర్లకు అప్పగిచ్చింది. ఇటీవల తాజాగా బాలికల గురుకులాలు, కస్తూర్బా పాఠశాలలు, కళాశాల తనిఖీ బాధ్యతను మహిళా ఐఏఎస్ అధికారులకు అప్పగిస్తూ మరో నిర్ణయం తీసుకున్నది తెలిసిందే. బాలికల గురుకులాలు, కస్తూర్బాల్లోనే కలుషిత ఆహారం తీసుకొని విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్న సంఘటనలు ఎక్కువ జరుగుతుండడంతో వాటిని పకడ్బందీగా అరికట్టేందుకు ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి ఈనిర్ణయం తీసుకున్నది.

## మనస్తాపంతో యువతి ఆత్మహత్య

చిట్యాల, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : మనస్తాపంతో ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం కేంద్రంలో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిట్యాలకు చెందిన బుర్ర సునీత, శ్రీధర్ దంపతుల కూతురు నవ్య (22)ను చల్లగరిగ గ్రామానికి చెందిన యువకుడు కొద్ది నెలలుగా వేధిస్తున్నాడు. ఆమె ఫొటోలను సోషల్ మీడియాలో పోస్టు చేసేవాడు. దీంతో నవ్య మనస్తాపం చెందింది. ఇంట్లోని వారందరూ నిద్రిస్తున్న సమయంలో పురుగుల మందు తాగింది. ఆపై ఉరేసుకుంది. కొంత సమయం తర్వాత గమనించిన కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేయగా అప్పటికే నవ్య మృతి చెందింది. మృతురాలి తండ్రి శ్రీధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు.

## విద్యుదాఘాతంతో విద్యార్థి మృతి

దంతాలపల్లి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న బానోత్ అనిల్ (18) ఆదివారం రాత్రి విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం..


అనిల్ (ఫైల్)

గోప్యతండాకు చెందిన అనిల్ చేతులు పైకి లేపడంతో పైకప్పు ఇనుప రేకులకు తగిలాయి. దీంతో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కింద పడడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. చికిత్స కోసం బంధువులు తొర్రూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా ఆయన మృతి చెందాడు. మృతుడి తండ్రి బానోత్ బాలు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి ముగ్గురు సోదరీమణులు, తల్లి సరోజ, తండ్రి బాలు ఉన్నారు. అనిల్ మృతి పట్ల ప్రధానోపాధ్యాయుడు వేణుమాధవ్‌రెడ్డి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

# మేడారంలో సందడి


జంపన్నవాగులో పుణ్య స్నానాలు ఆచరిస్తున్న భక్తులు


గద్దెల వద్దకు తరలి వస్తున్న భక్తులు

- 30 వేలకు పైగా తరలి వచ్చిన భక్తులు
- మినీ జాతరకు ముందు భారీగా మొక్కులు


వనదేవతలను దర్శించుకుంటున్న భక్తులు

తాడ్వాయి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో సమ్మక్క- సారలమ్మ మినీ జాతరకు 23 రోజుల సమయం మాత్రమే ఉంది. ఈ క్రమంలో అమ్మవార్ల సన్నిధిలో భక్తుల సందడి నెలకొంది. భ క్తులు వనదేవతలను దర్శించుకొని ముందస్తు మొక్కులు చెల్లించుకుంటున్నారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఆదివారం భారీ సంఖ్యలో తరలివచ్చారు. సుమారు 30 వేల మంది తల్లులను దర్శించుకున్నారని అధికారులు తెలిపారు. భక్తులు ముందుగా జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించి, కల్యాణ కట్టల్లో తలనీలాలు ఇచ్చారు. అమ్మవార్ల గద్దెల వద్దకు చేరుకొని పూలు, పండ్లు, పసుపు, కుంకుమ, చీరె, సారె, కొబ్బరి కాయలు, బెల్లం(బంగారం) సమర్పించుకున్నారు. యాట మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పరిసరాల్లోని విడిది గృహాల్లో, అడవి ప్రాంతంలోని చెట్ల కింద సేద తీరారు. దేవస్థానం ప్రాంగణంలో సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు.

### ఎప్పటికప్పుడే శుభ్రం

మేడారం వనదేవతల సన్నిధిలో గద్దెల ప్రాంగణంలో భక్తులు వదులుతున్న వ్యర్థాలను దేవాదాయ సిబ్బంది ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో గద్దె ప్రాంగణంలో పారిశుధ్యం లోపిస్తోంది. దీంతో కార్మికులు ఎప్పటికప్పుడు ఆ పరిసరాలను శుభ్రం చేస్తున్నారు.

### పోలీసుల బందోబస్తు

మేడారంలో ఆదివారం 30 వేలకు పైగా భక్తులు తరలి రావడంతో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, ట్రైనీ ఎస్సై జగదీశ్వర్‌రెడ్డి నేతృత్వంలో తొమ్మిది మంది సీసీఎస్ సిబ్బంది, 15 మంది క్యూఆర్‌టీ, నలుగురు డబ్ల్యూపీసీ సిబ్బందితోపాటు టీజీ ఎస్పీ మేడారం బెటాలియన్, తాడ్వాయి పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు ఈ బందోబస్తులో పాల్గొన్నారు. జంపన్నవాగు నుంచి వనదేవతల గద్దెల వరకు భద్రత చర్యలు చేపట్టారు.

### అందుబాటులో అంబులెన్స్‌లు

మేడారంలో భక్తులకు అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవల కోసం రెండు అంబులెన్స్ సర్వీసులను అందుబాటులో ఉంచారు. టీజీఎస్పీ బెటాలియన్ పోలీసులు, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వీటిని సమకూర్చారు.

# సంక్షోభంలో రైతాంగం

**ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షుడు వెంకట్రామయ్య**



మహబూబాబాద్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఏఐకేఎంఎస్ నేతలు

మహబూబాబాద్ రూరల్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : దేశవ్యాప్తంగా రైతాంగం తీవ్రమైన సంక్షోభంలో చిక్కుకుని, అప్పుల ఊబిలోకి కూరుకుపోయి.. ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆదివారం అంబేద్కర్ సెంటర్ నుంచి అరుణోదయ కళాకారుల డప్పుల ప్రదర్శనతో పట్టణ పురవీధుల గుండా ర్యాలీగా గంగాపుత్ర భవనం వరకు చేరుకున్నారు. తొలుత ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కోటేశ్వర్‌రావు సంఘం జెండాను ఆవిష్కరించారు. కోటేశ్వర్‌రావు, బిక్షపతిల అధ్యక్షతన జరిగిన రెండు సంఘాల విలీన సభకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) చట్టం చేయాలని, కార్పొరేట్‌లకు దేశ వ్యవసాయ రంగాన్ని అప్పగించే రైతు వ్యతిరేక విధానాలను మోదీ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు.

### గిట్టుబాటు ధర కోసం చట్టం తీసుకురావాలి

రైతులు కనీసం పంటకు పెట్టిన పెట్టుబడులు, గిట్టుబాటు ధర రాక వారు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని, పంటల ధర కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని వేములపల్లి వెంకట్రామయ్య డిమాండ్ చేశారు. రైతులకు వస్తున్న ఆదాయం ప్రభుత్వ రంగ ఉద్యోగుల వేతనంలో పదో వంతు కూడా ఉండడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని పట్టించుకోకుండా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్‌శక్తులకు అప్పగించడానికి చట్టాలు మారుస్తున్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతాంగానికి రైతు భరోసా పెంచి ఇస్తామని, రైతును రాజు చేస్తామని, పోడు భూములకు పట్టాలిస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని చెప్పారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మండల వెంకన్న, గౌని ఐలయ్యలు మాట్లాడుతూ... ఏఐకేఎంఎస్ సంఘాలు వేర్వేరుగా అనేక రైతు ఉద్యమాలు చేస్తూ వస్తున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టే ఉద్యమాన్ని ఐక్యత ద్వారానే సాధిస్తామని, పోరాటాన్ని ఉధృతం చేస్తామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు వెంకటరామిరెడ్డి, సత్యం, రాజు, జడ సత్యనారాయణ, డేవిడ్‌కుమార్, లాల్‌కుమార్, భూమన్న, నందగిరి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మహాసభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

## కార్మికుల కడుపు నింపండి

**ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య**

మహబూబాబాద్ రూరల్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : పట్టణాలను సుందరంగా మార్చుతున్న మునిసిపల్ కార్మికులకు పాలకులు సన్మానాలు, సలాంలు కొట్టడం కాదు.. వారి కుటుంబాలను పోషించుకునేందుకు కనీస వేతనం అమలు చేయాలని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ప్రగతిశీల మునిసిపల్ వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ) రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గుమ్మడి నర్సయ్య అన్నారు. మునిసిపల్ కార్మికుల 2వ మహాసభలను పురస్కరించుకుని ఆదివారం మహబూబాబాద్‌లోని కూరగాయల మార్కెట్ నుంచి తహసీల్దార్ కార్యాలయం, నెహ్రూసెంటర్ ప్రభుత్వ ఆస్పత్రి మీదుగా పేరాల కట్టయ్య ఫంక్షన్ హాల్ వరకు మునిసిపల్ కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. తొలుత రాష్ట్ర అధ్యక్షులు జి. రామయ్య సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ రాజకీయ నాయకులు కార్మికులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో 17 మునిసిపల్ కార్పొరేషన్‌లు, 129 మునిసిపాలిటీల్లో సుమారు 60 వేల మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిన పని చేస్తున్నట్లు తెలిపారు. కార్మికులను పర్మినెంట్ చేయకపోవడం గత పాలకుల తప్పిదమేనన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం మునిసిపాలిటీల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.15,600 మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మునిసిపాలిటీల్లో పనిచేస్తున్న కార్మికులందరికి కూడ మేడే కానుకను ప్రకటించి రూ.1000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వి.కృష్ణ, ప్రధాన కార్యదర్శులు కె.సూర్యం, వి.ప్రవీణ్, నాయకులు కిరణ్, యాకూబ్, మల్లేశం, కొత్తపల్లి రవి, బీ సూర్యం, నారాయణ, మహేందర్, గురువయ్య, వెంకటేశ్వర్లు, కుమార్, యాదమ్మ, భూలక్ష్మి, నాగమ్మ పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి నిలదీత

నర్సింహులపేట, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వంతడుపలలో పంచాయతీ కార్యదర్శి బాశపంగు వెంకన్నను ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో కొందరు గ్రామస్థులు నిలదీసి ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో భాగంగా రైతు భరోసా, రేషన్ కార్డుల దరఖా స్తుల పరిశీలిస్తున్న క్రమంలో గ్రామానికి చెందిన ఇర్రి శ్రీను, బోర వెంకన్న, జంపాల లెనిన్‌లతో పాటు మరో 20 మంది లబ్ధిదారులు అర్హులైనప్పటికీ రేషన్ కార్డుల లిస్టులో పేర్లు లేవని అధికారులు, పంచాయతీ కార్యదర్శి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై కార్యదర్శి వెంకన్నను వివరణ కోరగా ఉన్నతాధికారులు అందజేసిన జాబితాలోని పేర్లను మాత్రమే పరిశీలిస్తున్నామని, తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు.

## కోటగుళ్లను సందర్శించిన నార్కోటిక్ బ్యూరో ఎస్పీ

గణపురం, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని కాకతీయ కట్టడమైన కోటగుళ్లను తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయిచైతన్య ఆదివారం సందర్శించారు. తన సతీమణి కీర్తితో కలిసి పర్యటించారు. కోట గుళ్లలో ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయన్ను స్వామి వారి శేష వస్త్రాలతో ఆశీర్వదించారు. అర్చకుడు నాగరాజు శాలువాతో సన్మానించారు. గత సంవత్సరం ఆలయంలో నందీశ్వరుడి విగ్రహాన్ని తన సొంత ఖర్చు లతో ప్రతిష్ఠించినట్టు పోతరాజు తెలిపారు.


కోటగుళ్లలో పూజలు చేస్తున్న ఎస్పీ సాయిచైతన్య దంపతులు


గాంధీనగర్‌లో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి సీతక్క

## క్యాలెండర్ ఆవిష్కరణ

కొత్తగూడ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : ఆదివాసీ (గిరిజన) ఉద్యోగుల సంక్షేమ, సాంస్కృతిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని మంత్రి సీతక్క మండలంలోని గాంధీనగర్‌లో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చుంచ సారయ్య, దనసరి అంజయ్య, వాసం వీరస్వామి, చుంచ శ్రీను, ఈసం సారంగపాణి, సువర్ణపాక సమ్మయ్య, యాప బ్రహ్మయ్య, వట్టం సాయిలు, ఈసాల లక్ష్మయ్య పాల్గొన్నారు. అలా గే కొత్తగూడ మండలం గాంధీనగర్‌లో ఐఎన్‌టీయూసీ మండల ప్రధాన కార్యదర్శి పాఖల స్వామి ఇంట్లో నిర్వహించిన శుభకార్యానికి మంత్రి సీతక్క హాజరయ్యారు. స్వామి కూతురును ఆశీర్వదించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి, డీసీసీ జనరల్ సెక్రటరీ బానోత్ రూప్‌సింగ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి, అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్, మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, మాజీ ఎంపీటీసీ హలావత్ సాలూకీ సురేష్ పాల్గొన్నారు.

## సీఐగా గణేష్ బాధ్యతల స్వీకరణ


సీఐ గణేష్

తొర్రూరు, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : తొర్రూరు నూతన సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా తౌటం గణేష్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన సీఐ జగదీష్ ఏసీబీ కేసులో అరెస్టు కాగా, 2009 బ్యాచ్‌లో ఎస్సైగా ఎంపికై ఇంటిలిజెన్స్ సీఐగా మట్టెవాడ, ఆత్మకూర్, సీసీఎస్ వరంగల్, విజిలెన్స్ ఎలక్ట్రిసిటీలో పనిచేస్తున్న గణేష్‌ను తొర్రూరు సీఐగా నియమిస్తూ మల్టిజోన్ ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేయగా, ఆదివారం సీఐగా బాధ్యతలు చేపట్టారు. సర్కిల్ పరిధిలోని ప్రజలు సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు.


వడ్ల బస్తాలను తరలిస్తున్న వాహనాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు

## 359 వడ్ల బస్తాల చోరీ

**ఎనిమిది మందిపై కేసు నమోదు**

నెల్లికుదురు జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : మేచరాజుపెల్లిల్లో వడ్లబస్తాలను చోరీ చేసి, తరలిస్తున్న వాహనాన్ని స్వాధీనం చేసుకుని 8 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్‌బాబు తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం. మేచరాజుపెల్లిలో పోలీస్‌లు పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో అశోక్‌లేలాండ్ వాహనంలో 50 వడ్ల బస్తాలను తరలిస్తున్న క్రమంలో ఆదివారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. రాయపర్తి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన హలవత్‌సాగర్‌ను అదుపులోకి తీసుకొని, విచారణ చేపట్టి వివరాలను వెల్లడించారు. మేచరాజుపెల్లిలో 50 బస్తాలు, తొర్రూరులో 30 బస్తాలు, పూసపెల్లిలో 30 బస్తాలు, ఇనుగుర్తిలో 20 బస్తాలు, రాయపర్తిలో 104 బస్తాలు, నెక్కొండలో 75 బస్తాలు, పర్వతగిరిలో 30 బాస్తాలు చోరీచేసి, కేసముద్రం మండలకేంద్రానికి చెందిన బానోత్ నెహ్రూ, బానోత్ రాములకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. మొత్తం రూ.4 లక్షల విలువ చేసే 359 బస్తాలను స్వాధీనం చేసుకొని, చోరీకి పాల్పడిన 8 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు.

# దామోదర్ ఎన్‌కౌంటర్‌పై విచారణ జరిపించాలి


- తక్షణమే బూటకపు ఎన్‌కౌంటర్లను ఆపాలి
- సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్

మహబూబాబాద్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : సీపీఐ మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి బడె చొక్కారావు (అలియాస్ దామోదర్) ఎన్‌కౌంటర్‌పై సుప్రీంకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ డిమాండ్ చేశారు. ఆయన పేరిట మహబూబాబాద్ జిల్లా 'ఆంధ్రజ్యోతి' కార్యాలయానికి ఆదివారం పంపిన ఒక ప్రకటనలో పలు అంశాలను వెల్లడించారు. ఈనెల 16న ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లా పూజారి కంకేర్ మారేడు బాక అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో చొక్కారావుతో పాటు మరో 17 మంది మావోయిస్టులు మృతి చెందారని చెప్పారు. గత కొన్ని దశాబ్దాలుగా మధ్య భారతంలోని అడవుల పైన, అందులోని సహజ సంపదలు, గనులు, ఖనిజాలపైన కార్పొరేట్ శక్తుల కన్ను పడిందన్నారు. భారతదేశం ప్రపంచంలోని అన్ని దేశాల కంటే ఎంతో సుసంపన్నమైన దేశమని, సకల సంపదలతో నిండి ఉన్న దేశం, ఈ సంపదలను అనాదిగా ఆధిపత్య శక్తులు, బడా బూర్జువా, భూస్వామ్య, నిరంకుశ, దోపిడీ శక్తులు, పాలకవర్గాలు అనుభవిస్తూ వచ్చాయన్నారు. వందల సంవత్సరాలుగా దేశాన్ని బ్రిటిష్, ఫ్రెంచ్, డచ్ తదితర వలసవాదులు కొల్లగొట్టారన్నారు. తెల్లదొరలు పోయినా.. తర్వాత నల్ల దొరలు ఈ దేశాన్ని తిరిగి బడాబడా విదేశీ కంపెనీలకు, కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తూ వారు దోపిడీ శక్తులతో కుమ్మక్కయ్యారని తెలిపారు.

### కార్పొరేట్ శక్తులతో చేతులు కలిపిన కేంద్రం

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా స్వదేశీ జపం చేస్తూ.. విదేశీ కంపెనీలతో, స్వదేశీ పెట్టుబడి దారులతో, కార్పొరేట్ శక్తులతో చేతులు కలిపిందని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ ఆరోపించారు. రామనామం పేరుతో ప్రజలను దారి మళ్లించి, హిందుత్వం పేరుతో దేశంలోని ప్రజలను రెచ్చగొడుతూ, కులాల మధ్య చిచ్చు పెడుతూ.. జాతుల మధ్య మంట రాజేస్తున్నారని చెప్పారు. బ్రిటిష్ పాలకుల మాదిరిగానే విభజించు, పాలించు అన్న కుటిల నీతిని ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. దేశ ప్రజల ఆలోచనలను దారి మళ్లిస్తూ యువతకు ఉద్యోగ కల్పన చేయకుండా వారిని మతఛాందస వాదంలోకి దింపుతూ సకలరంగాలను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ చేస్తున్నట్లు పేర్కొన్నారు. బ్రిటిష్ వారు అనుసరించిన ఎత్తుగడలనే ఈ హిందు ఫాసిస్టు పాలకులు సైతం అనుసరిస్తూ దేశాన్ని పూర్తిగా దివాళ తీయిస్తున్నారన్నారు. ప్రజలు, పౌరులు, ప్రజాస్వామికవాదులు, మేధావులు అందరూ ఈ సత్యాన్ని గుర్తించాలన్నారు. దేశం హిందు ఫాసిజపు ప్రమాదంలో మునిగిపోతుందన్నారు. ఈ కుట్రల్లో భాగంగానే మధ్య భారతంలో ఆదివాసీలు, మావోయిస్టులపైన కేంద్ర ప్రభుత్వం యుద్ధానికి దిగుతోందన్నారు. ఆదివాసీల గూడాలను తగులబెడుతూ ఖాళీ చేయిస్తూ క్యాంపుల్లో నిర్బంధిస్తూ అక్రమ కేసుల పేరిట వారిని జైల్లో పెడుతున్నారన్నారు. ప్రశ్నించే గొంతులను నులిమివేస్తుంటే దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ఈ దేశ సంపదను కాపాడేందుకు పోరాడుతున్న ఆదివాసీలకు, ఉద్యమకారులకు, విప్లవకారులకు సంఘీభావం ప్రకటించాలని, కేంద్రప్రభుత్వ ఫాసిస్టు విధానాలను ప్రతిఘటించాలని, బూటకపు ఎన్‌కౌంటర్‌పై సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే విచారణ జరిపించాలని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అశోక్ డిమాండ్ చేశారు.




WANTED DRIVERS
5 సం॥ Experience గల 20 మంది డ్రైవర్లు కావలెను. వరంగల్ మరియు మహబూబాబాద్ జిల్లాల వారికి ప్రాధాన్యత. సంప్రదించండి: 8897361521 AJW-226025

PLOT FOR SALE
రాఘవపూర్ (V) స్టేషన్‌ఘన్‌పూర్ (M) సర్వే.నెం.53 & 54 మెయిన్ రోడ్ వరంగల్ హైవే 299 చ॥గ॥ ప్లాటు అమ్మబడును. సం॥ 8106523236 AJW-226086

WANTED
హాస్పిటల్‌లో పని చేయుటకు PRO's, సిస్టమ్ ఆపరేటర్లు కావలెను. కాకాజీ కాలనీ, హన్మకొండ. సం॥ 9032753764 AJW-226365

PLOT FOR SALE
వరంగల్, ములుగు రోడ్డు ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్ద 110 చ॥గ॥ ప్రహరి గోడ, గేటు గల ప్లాటు అమ్మబడును. సం॥ 9848423809. AJW-226023

సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్ వైజర్స్ కావలెను
హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్ మరియు సూపర్ వైజర్స్ కావలెను. జీతం: 12,000-14000. సం॥ 8888072125 AJW-226364

అమ్మబడును
AJW-226156

WANTED
60 రకాల చెక్ యువ సాఫ్ట్‌వేర్ వర్కర్లు కావలెను. సం॥ 8143909459 AJW-226022

TOLET
HNK అడ్వకేట్స్ కాలనీలోని నగర్‌లో Ground Floor 1BHK కిరాయికి ఇవ్వబడును. సం॥ 8309518599 AJW-226028

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013 8978510273
వరంగల్ 9985406150 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9985418040
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232

TOLET
వరంగల్, ములుగు రోడ్డు ఇండస్ట్రియల్ ఎస్టేట్ యందు 2 షెడ్లు, 250 Sft గోడౌన్లు కిరాయికి ఇవ్వబడును. సం॥ 9848423809. AJW-226024

TOLET
హంటర్ రోడ్ Arya Vysya High School సమీపంలో 20X40 షెడ్ మరియు 10X20 షెడ్‌లు Godowns & Shops కు కిరాయికి ఇవ్వబడును. సం॥ 9849149345 AJW-3275


పాఠకులకు ముఖ్య గమనిక
పాఠకులకు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజ్ - ఏడిటర్

ప్రతి వాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనలకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-
గమనిక : మీరు ఇచ్చే ప్రతి ప్రకటనకు 5% GST అదనంగా చెల్లించవలెను.

# బేరాలు కుదిరాయి..

- ఉపాధ్యాయుల పరస్పర బదిలీల్లో బయట పడుతున్న లీలలు
- ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా 332 దరఖాస్తులు
- కాసుల కోసం మరో పది రోజుల్లో రిటైర్డ్ అవుతున్న వారి కక్కుర్తి
- చేతుల మారనున్న సుమారు రూ.50 కోట్లు

వరంగల్ ఎడ్యుకేషన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): పరస్పర బదిలీల ప్రక్రియ కొంత మంది ఉపాధ్యాయులకు కాసుల వర్షం కురిపిస్తోంది. జీవో నెంబరు 317తో నష్టపోయిన ఉపాధ్యాయుల బదిలీలకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపడంతో పరస్పర బదిలీల కోసం ఎదురుచూస్తున్న ఉపాధ్యాయుల మధ్య బేరాలు కుదిరాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 332 మంది ఉపాధ్యాయులు పరస్పర బదిలీల కోసం దరఖాస్తులు చేసుకోగా సుమారు రూ.50 కోట్ల మేర చేతుల మారనున్నట్లు ఉపాధ్యాయవర్గాల్లో చర్చ జోరుగా సాగుతోంది. ఇప్పటికే 75శాతానికి పైగా అడ్వాన్స్ చెల్లింపులు సైతం అయినట్లు ప్రచారం జరుగుతోంది.



## రిటైర్మెంట్‌కు దగ్గరగా ఉన్నవాళ్లే ఎక్కువ

కాసులకు కక్కుర్తి పడుతున్న కొంత మంది రిటైర్మెంట్‌కు దగ్గరగా ఉన్న ఉపాధ్యాయులే మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్లకు బేరాలు కుదుర్చుకొని దరఖాస్తులు చేసుకున్నట్లు తెలుస్తోంది. 317తో అన్యాయం జరిగిన ఉపాధ్యాయుల కంటే పట్టణప్రాంతాల్లో ఉంటేనే వారి ప్రైవేటు వ్యాపారాలను చక్కబెట్టుకోవచ్చుననే ఉపాయంతో ఉపాధ్యాయులు ఒప్పందాలు కుదుర్చుకున్నారని ప్రచారం జరుగుతోంది. ఉద్యోగ విరమణకు దగ్గరగా ఉన్న ఉపాధ్యాయులు బేరాలు కుదుర్చుకొని సుదూర ప్రాంతాలకు వెళ్లేందుకు పూర్తిస్థాయిలో సిద్ధమైనట్లు తెలుస్తోంది. మరో రెండు, మూడు నెలల్లోనే ఉద్యోగ విరమణ పొందనున్న ఉపాధ్యాయులే ఎక్కువగా బేరాలు కుదుర్చుకొని మారుమూల ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధమైనట్లు సమాచారం.

- వరంగల్ జిల్లా కేంద్రమైన వరంగల్ మండల పరిధిలోని ఓ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ఈనెల రిటైర్డ్ అవుతున్నారు. ఆయన రూ.10లక్షలకు బేరం కుదుర్చుకుని మహబూబాబాద్ జిల్లాకు వెళ్లేందుకు దరఖాస్తు చేసుకున్నారు.
- ఈ నెలలోనే హనుమకొండ జిల్లాలోని ధర్మసాగర్ మండల పరిధిలోని ఓ జడ్పీహెచ్ఎస్‌లో పనిచేస్తున్న మరో ఉపాధ్యాయుడు భారీ మొత్తానికి ఒప్పందం కుదుర్చుకొని మహబూబాబాద్ వెళ్లేందుకు దరఖాస్తు చేసుకున్నారు.
- ఏప్రిల్ మాసంలో రిటైర్డ్ కానున్న ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం కాసులకు కక్కుర్తి పడి ములుగు జిల్లాకు వెళ్లేందుకు దరఖాస్తు చేసుకున్నారు.

### ఒప్పందాలు రూ.10లక్షల పైమాటే..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పరస్పర బదిలీల కోసం దరఖాస్తులు చేసుకున్న వారంతా ముందుగానే పరస్పర ఒప్పందాలు కుదుర్చుకొనే దరఖాస్తులు చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. పట్టణ ప్రాంతాలకు వస్తున్న టీచర్లు వారి స్థానాల్లోకి వెళుతున్న టీచర్లకు అక్షరాల పది లక్షల రూపాయలను సమర్పించుకునేందుకు మధ్యవర్తి ద్వారా ఒప్పందాలు కుదుర్చుకున్నారని ఉపాధ్యాయవర్గాల్లో బహిరంగంగానే చర్చ కొనసాగుతోంది. ఒప్పందాల ప్రకారం 75 శాతం ముందుగానే చెల్లించి, పని పూర్తయ్యాక మిగతా 25 శాతం చెల్లించేందుకు ఇరువర్గాలు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. ఇక పాఠశాలలు, డీఈవో, డైట్, బీఈడీ కార్యాలయాల్లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది సైతం పరస్పర బదిలీల కోసం దరఖాస్తులు చేసుకొని రూ.7 నుంచి రూ.10లక్షల వరకు బేరాలు కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది.

## భలే లీలలు

పరస్పర బదిలీల ప్రక్రియలో భలే లీలలు బయటపడుతున్నాయి. అసలు అన్యాయం జరిగిన ఉపాధ్యాయులకంటే కాసులకు కక్కుర్తి పడుతున్న కొసరు ఉపాధ్యాయులకే లాభం చేకూరుతున్నట్లు ఉపాధ్యాయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

- 317లో ప్రిఫరెన్షియల్ కేటగిరీ వినియోగించుకొని పట్టణ ప్రాంతాలకు వచ్చిన ఉపాధ్యాయులే ఇప్పుడు పరస్పర బదిలీలకు దరఖాస్తు చేసుకున్నారు.
- 2022లో నిర్వహించిన పరస్పర బదిలీల్లో పట్టణ ప్రాంతాలకు వచ్చిన వారే తిరిగి పరస్పర బదిలీలకు దరఖాస్తులు చేసుకున్నారు.
- 317లో అన్యాయానికి గురై ప్రమోషన్ పొందిన వారు వారి ప్రమోషన్ కేటగిరిలో పరస్పర బదిలీలకు దరఖాస్తులు చేసుకున్నారు.
- 2024 డీఎస్సీలో ఎంపికై పట్టణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో పనిచేస్తున్న కొంత మంది ఉపాధ్యాయులు పరస్పర బదిలీలకు దరఖాస్తు చేసుకున్నారు.

**ఉమ్మడి జిల్లాలో పరస్పర బదిలీల దరఖాస్తుల వివరాలు**

| జిల్లా | దరఖాస్తుల సంఖ్య |
|---|---|
| వరంగల్ | 55 |
| హనుమకొండ | 91 |
| జనగామ | 25 |
| మహబూబాబాద్ | 59 |
| భూపాలపల్లి | 70 |
| ములుగు | 32 |
| మొత్తం | 332 |

# ఆశల పల్లకీలో..

- కాంగ్రెస్ పార్టీలో మొదలైన పదవుల పందేరం
- నామినేటెడ్‌తో పాటు డీసీసీ పదవుల భర్తీకి కసరత్తు
- జిల్లా స్థాయి నామినేటెడ్ పదవుల భర్తీకి సైతం సన్నాహాలు
- మంత్రివర్గ విస్తరణపై ఎమ్మెల్యేల ముమ్మర ప్రయత్నాలు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

కాంగ్రెస్‌లో పదవుల పందేరం మొదలైంది. ఈ నెలాఖరులోగా కీలక నామినేటెడ్ పదవుల భర్తీతో పాటు డీసీసీ అధ్యక్షుల నియామకం, టీపీసీసీ కార్యవర్గాన్ని విస్తరించేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం చేస్తున్న కసరత్తు నేతల్లో ఆశలను పెంచుతున్నాయి. నామినేటెడ్ పదవి దక్కకుంటే పార్టీలో కీలక పదవులను కొట్టేయాలనే ఆలోచనలో నేతలు జోరుగా లాబీయింగ్ చేస్తున్నారు. పైగా మంత్రివర్గ విస్తరణపై కూడా ప్రచారం జరుగుతుండటంతో 'ఒక్క చాన్స్' అంటూ ఇద్దరు, ముగ్గురు ఎమ్మెల్యేలు అధిష్ఠానంపై ఒత్తిడి తెస్తున్నారు. నామినేటెడ్.. లేదంటే పార్టీ పగ్గాలు చేతిలోకి తీసుకునేందుకు కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేలు ప్రయత్నాలు చేస్తున్నారు. తమతో పాటు జిల్లా స్థాయిలో కేడర్‌కు పదవుల కోసం ఎమ్మెల్యేలు అధిష్ఠానంపై ఒత్తిడి పెంచుతుండడంతో హస్తంలో ఆశలు చిగురిస్తున్నాయి.

## ఓరుగల్లులో ఢీసీసీలే

కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవులను ఎమ్మెల్యేలకే ఇవ్వాలని అధిష్ఠానం సూత్రప్రాయంగా నిర్ణయించినట్లుగా ప్రచారం జరుగుతోంది. చాలా జిల్లాల్లో ఈ పదవులను చేపట్టేందుకు ఎమ్మెల్యేలు ఆసక్తిగా లేరని సమాచారం. దీంతో సీనియర్ నేతలు, క్రియాశీలకంగా ఉన్న నేతల పేర్లను అధిష్ఠానం పరిశీలిస్తుందనే ప్రచారం ఉంది. ప్రధానంగా హనుమకొండ జిల్లా అధ్యక్ష పదవి హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సుదీర్ఘ కాలం పాటు కొనసాగుతున్నారు. మరోసారి ఇదే పదవిలో కొనసాగేందుకు నాయిని సుముఖంగా లేనట్లుగా తెలుస్తోంది. దీంతో హనుమకొండ జిల్లాలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఉన్నారు. ఈయనకు వయసు రీత్యా, సీనియారిటీపరంగా చూసినా డీసీసీ ప్రెసిడెంట్ పోస్టు నిర్వహించే పరిస్థితి లేదు. దీంతో ఈ జిల్లాలో డీసీసీ అధ్యక్ష పదవి ఎవరికి దక్కుతుందనే ఉత్కంఠ నెలకొంది. అయితే ఆయిల్ ఫెడ్ చైర్మన్‌గా ఉన్న జంగా రాఘవరెడ్డి హనుమకొండ డీసీసీపై కన్నేయటంతో రాజకీయాలు ఉత్కంఠగా మారాయి. ఇప్పటికే ఎమ్మెల్యే నాయిని, జంగా మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా విభేదాలు ఉండడంతో హనుమకొండ డీసీసీ జంగా వదిలేందుకు ఎమ్మెల్యే నాయిని సిద్ధంగా లేరనేది పార్టీ వర్గాల వాదన. దీంతో డీసీసీ పదవి ఎవరికి దక్కుతుందనే చర్చ కాంగ్రెస్‌లో హాట్ హాట్‌గా నడుస్తోంది.

అలాగే జనగామ జిల్లాలో ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్థాయికి డీసీసీ ప్రెసిడెంట్ పోస్టు సరిపోదు. ఇక పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి పదవి ఇవ్వాలి. అయితే యశస్వినీరెడ్డి డీసీసీ బాధ్యతలు నిర్వహిస్తుందా? లేక తన అత్త మామిడాల ఝాన్సీరెడ్డికి ఇవ్వాలని అధిష్ఠానంపై ఒత్తిడి తెస్తుందా? అనే చర్చ జరుగుతోంది. ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మరోసారి కొనసాగేందుకు ఆసక్తితో ఉండటంతో జనగామ డీసీసీ ఎవరికి దక్కుతుందనే ఉత్కంఠగా ఉంది. ఇక మహబూబాబాద్ డీసీసీ అధ్యక్ష పదవిని స్థానిక ఎమ్మెల్యేకే ఇవ్వాలని అధిష్ఠానం భావిస్తున్నప్పటికీ.. గిరిజనేతర సామాజిక వర్గం నేతలు మాత్రం తమకు పార్టీ పదవి కేటాయించాలని అధిష్ఠానంపై ఒత్తిడి తెస్తున్నట్లుగా సమాచారం. సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి సొంత జిల్లా కావటంతో డీసీసీ సీటు ఎవరికి అనేది ఉత్కంఠగా మారింది.

భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవిని స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణకే అప్పగించేందుకు అధిష్ఠానం ఆసక్తిగా ఉన్నట్లుగా సమాచారం. అయితే ఎమ్మెల్యేకు డీసీసీపై ఆసక్తి లేదని తెలుస్తోంది. కాగా, ఇదే జిల్లాకు చెందిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సైతం తన అనుచరుడికి మరోసారి డీసీసీ పగ్గాలు వచ్చేలా అధిష్ఠానంపై ఒత్తిడి తెస్తున్నారనే వ్యాఖ్యలు వినబడుతున్నాయి. దీంతో భూపాలపల్లి డీసీసీ పదవి హాట్‌హాట్‌గా మారనుంది. ఇక ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ప్రస్తుత అధ్యక్షుడు అశోక్‌నే కొనసాగించే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. మంత్రి సీతక్కకు ముఖ్య అనుచరుడిగా ఉండటంతో అశోక్‌నే కొనసాగిస్తారనే ప్రచారం ఉంది. ఇక వరంగల్ డీసీసీపై ఉత్కంఠ నెలకొంది. మంత్రి కొండా సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా కావటంతో పాటు ఎమ్మెల్యేలు దొంతి మాదవరెడ్డి, కేఆర్ నాగరాజులు ఈ జిల్లా వారే కావటంతో డీసీసీపై ఉత్కంఠ నెలకొంది. డీసీసీ పదవి ఎమ్మెల్యేలకే ఇవ్వాల్సి వస్తే.. వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ముందు వరుసలో ఉంటారు. నర్సంపేట ఎమ్మెల్యే మాదవరెడ్డి పాతికేళ్ల కిందటే ఉమ్మడి జిల్లా డీసీసీ పదవిని నిర్వహించారు. అయితే మంత్రి కొండా సురేఖ ఎవరి వైపు మొగ్గు చూపుతారనేది ఆసక్తికరంగా మారింది.



## నామినేటెడ్‌పై నేతల్లో ఆశలు

కాంగ్రెస్ నేతల్లో పదవుల పంపకాలు ఉత్కంఠ రేపుతున్నాయి. ఇప్పటికే కొందరికి నామినేటెడ్ పదవులను అధిష్ఠానం కట్టబెట్టింది. మరికొంత మందికి కూడా రాష్ట్రస్థాయిలో చైర్మన్, డైరెక్టర్‌లాంటి పద వులు ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లుగా సమాచారం. జనగామ డీసీసీ అధ్యక్షుడిగా ఉన్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి రాష్ట్ర స్థాయిలో ఏదైనా కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. ఇక పాలకుర్తి నియోజకవర్గ నాయకురాలు మామిడాల ఝాన్సీరెడ్డి పేరు నామినేటెడ్ పదవుల జాబితాలో ఉందనే చర్చ ఉంది. అయితే రాజకీ యాల్లో క్రియాశీలకంగా ఉండాలనే లక్ష్యంతో ఉన్న ఝాన్సీరెడ్డి.. జనగామ డీసీసీ అధ్యక్ష పదవిని లేదా జడ్పీ చైర్‌పర్సన్ పదవిని ఆశిస్తున్నారనే పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అలాగే స్టేషన్‌ఘన పూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన సింగపురం ఇందిరకు సైతం లోక్‌సభ ఎన్నికల సమయంలో అధిష్ఠానం నామినేటెడ్ పదవిపై హామీ ఇచ్చిందనే ప్రచారం జరుగుతోంది. టీపీసీసీ అధి కార ప్రతినిధి గాజర్ల అశోక్‌కు కూడా ఎన్నికల సమయంలోనే నామినేటెడ్ పదవిపై అధిష్ఠానం హామీ లభించింది. అయితే అశోక్‌కు భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇస్తారనే ప్రచారం కూడా జరుగుతోంది.

వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ సైతం నామినేటెడ్ పదవి ఇవ్వాలని అధిష్ఠానంపై ఒత్తిడి తెస్తున్నారనే వ్యాఖ్యలు వినబడుతున్నాయి. వీరితో పాటు కాంగ్రెస్‌లో అనేక ఏళ్లుగా పని చేస్తున్న నేతలు నామినేటెడ్ పదవులతో పాటు పార్టీ పదవుల్లో ఏదైనా ఒక్కటి కీలకమైన పదవి దక్కకపోతుందా? అనే ఆశతో ఉన్నారు. అలాగే జిల్లా స్థాయిలో సీనియర్ నేతలు మార్కెట్ కమిటీలతో పాటు దేవాలయ కమిటీలు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవులపై ఆశలతో ఉన్నారు. కార్పొరేషన్‌లకు రాష్ట్రస్థాయి డైరెక్టర్ పదవులు కూడా ఉండటంతో వాటిలో ఏదో ఒకటి రాకపోతుందా? అనే ఆశతో కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

పదేళ్లుగా అధికారానికి దూరంగా ఉంటూ పార్టీని కాపాడుకుంటూ వస్తున్నవారికి నామినేటెడ్ భర్తీలో అవకాశాలు రాలేదనే ఆందోళన కేడర్‌లో వ్యక్తం అవుతోంది. మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న వరంగల్ తూర్పు, ములుగు నియోజకవర్గాల్లో కూడా జిల్లా స్థాయిలో నామినేటెడ్ పదవులు రాకపోవడంతో శ్రేణులు ఆవేదనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో అధిష్ఠానం నామినేటెడ్ పదవులపై దృష్టి పెట్టడంతో కేడర్‌లో జోష్ కనిపిస్తోంది.

### మంత్రివర్గ విస్తరణ.. టీపీసీసీలో చోటు

ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ఇద్దరు మహిళలకు సీఎం రేవంత్‌రెడ్డి తన మంత్రివర్గంలో అవకాశం కల్పించారు. అయితే ఈ నెలఖారులోగా మంత్రివర్గ విస్తరణతో పాటు ఒకరిద్దరికి మంత్రివర్గం నుంచి ఉద్వాసన తప్పదనే ప్రచారం జరుగుతోంది. దీంతో ఓరుగల్లు ఎమ్మెల్యేలల్లో ఒకరిద్దరు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు అధిష్ఠానం వద్దకు పరుగులు పెడుతున్నట్లు సమాచారం. ఓ సీనియర్ ఎమ్మెల్యేతో పాటు మరో జూనియర్ ఎమ్మెల్యే కూడా మంత్రి పదవిపై ఆశతో ఉన్నారనే చర్చ జరుగుతోంది. ఆ ఇద్దరు కూడా సీఎం వద్ద తమ దరఖాస్తు పెట్టారనే ప్రచారంలో ఉంది. అయితే మంత్రివర్గ విస్తరణలో కులాల సమీకరణల నేపథ్యంలో అవకాశం దక్కడం కష్టమేనని తెలుస్తోంది. అలాగే ఓ గిరిజన ఎమ్మెల్యే కూడా 'తనకో అవకాశం ఇవ్వండి ప్లీజ్..' అంటూ అధిష్ఠానానికి విజ్ఞప్తి చేస్తున్నారనే ప్రచారం ఉంది. ఇక వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోసం అధిష్ఠానంపై ఒత్తిడి పెంచుతున్నట్లుగా తెలుస్తోంది. అయితే సీఎం రేవంత్‌రెడ్డికి డిప్యూటీ స్పీకర్, లేదంటే ప్రభుత్వ చీఫ్‌విప్ పదవుల్లో ఏదో ఒకటి నాయిని రాజేందర్‌రెడ్డికి ఇచ్చేందుకు మొగ్గు చూపుతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి రాష్ట్ర మహిళ కాంగ్రెస్ చీఫ్ పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నారనే ప్రచారం ఉంది. అలాగే పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డికి కీలక బాధ్యతలు అప్పగించే యోచనలో సీఎం ఉన్నారనే తెలుస్తోంది.

# సామాజిక చైతన్య గీతిక.. జ్యోత్స్న

- పేదరికాన్ని లెక్కచేయక వందలాది పాటలతో ప్రతిభ
- తండ్రి నుంచి కళను అందిపుచ్చుకుని రాణింపు
- చిత్రసీమలో అడుగు పెట్టాలనే ఆకాంక్షతో పయనం
- సాంస్కృతిక సారథిలో గాయనిగా బాధ్యతలు

'ఆడుదాం డప్పుళ్ల దరువేయరా.. పల్లె తెలంగాణ పాట పాడరా.., అయ్యోనివా.. నువ్వు అవ్వోనివా.. తెలంగాణోనికి నువ్వు పాలోనివా.., రగులుతున్నది తెలంగాణము రాయేసుడా రారా.., ఇత్తనని చెప్పుదేంది తెలంగాణ.., ఇగో అగో అనుడేందిర తెలంగాణ.., అమ్మ సోనియమ్మ ఓ తల్లి సోనియమ్మ.. అనే పాటలకు ఆమె ప్రాణం పోసింది. ఉద్యమ గీతాలు.. జానపద గేయాలు.. సామాజిక చైతన్య గీతాలు.. ప్రభుత్వ సంక్షేమ గీతాలు.. సినిమా పాటలను ఆలపిస్తూ పాటల ప్రతిభను మెరుగుపరుచుకుంటోంది. కళకు, ప్రతిభకు పేదరికం అడ్డుకాదని నిరూపిస్తూ పాట అంటే తెలియని పసిప్రాయం నుంచే పలు వేదికలపై తన గాత్రంతో ఉర్రూతలూగించింది మైదం జ్యోత్స్న. కాలికి గజ్జెకట్టి నాడు తెలంగాణ ఉద్యమ గీతాలు ఆలపించిన జ్యోత్స్న.. నేడు గ్రామీణ ప్రాంతాల జానపదాలు, సామాజిక గీతాలు, సినిమా పాటలు ఆలపిస్తోంది.


వేదికపై పాట పాడుతున్న జ్యోత్స్న

• యువ

వరంగల్ కార్పొరేషన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): జననాట్య మండలి కళాకారిణిగా గుర్తింపు పొందిన.. ఖిలావరంగల్‌కు చెందిన మైదం జ్యోత్స్న తన తండ్రి ప్రతాప్ నుంచి కళను పుణికిపుచ్చుకుని తనకు తెలియకుండానే ఎంచుకున్న కళలో రాణిస్తోంది. ప్రస్తుతం తెలంగాణ సారథి కళాకారిణిగా హనుమకొండ జిల్లా బృందానికి నాయకత్వం వహిస్తున్న ఆమె గాయనిగా రాణించి 2023లో తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వరంగల్ నెరేళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో 'నంది' అవార్డు అందుకుంది. వరంగల్ జిల్లా ఖిలా వరంగల్‌కు చెందిన మైదం ప్రతాప్ - శోభారాణిలకు ఇద్దరు కుమార్తెలు ఝాన్సీ, జ్యోత్స్న. ఉద్యమాలకు పురిటిగడ్డగా పేరుగాంచిన ఖిలావరంగల్ నుంచి ఐదు దశాబ్దాలుగా వందలాది మంది విప్లవం వైపు అడుగులేశారు. ఇదే క్రమంలో ప్రతాప్ కూడా కుటుంబాన్ని, ఇద్దరు ఆడపిల్లలను వదిలి అప్పటి పీపుల్స్‌వార్ బాట పట్టాడు.

దాంతో పిల్లల బాగోగులు తల్లి శోభారాణి చూసుకుంది. కూలీనాలి చేసి వారిని పోషించింది. 1998లో ప్రతాప్ అరెస్టు అయి విడుదలైన తర్వాత గద్దర్, సంజీవ్, బుర్ర రాములు, కోటేశ్వర్‌రావు, యాదన్న, నాగన్న, నలిగంటి చంద్ర మౌళి, గర్జన, యశ్పాల్‌తో కలిసి ప్రజాచైతన్య గీతాలు ఆలపించాడు. కొద్ది రోజుల తర్వాత జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన రెండు కాళ్లు విరగడంతో ఆరు మాసాల పాటు మంచానికే పరిమిత మయ్యాడు. తర్వాత ఆటోడ్రైవర్‌గా పని చేసి పిల్లలను పోషించాడు. 2014లో కొందరు వ్యక్తులు చెన్నైలో పని ఉందని ప్రతాప్‌ను తీసుకెళ్లి అక్కడే వదిలేసి వచ్చారు. ఇప్పటికీ ప్రతాప్ ఎక్కడ ఉన్నాడో ఎవరికీ తెలియదు. పోలీసులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండా పోయింది.


నంది అవార్డు స్వీకరిస్తున్న జ్యోత్స్న (ఫైల్)

## చిన్ననాడే అబ్బిన కళ..

తండ్రి కళాకారుడు కావడంతో జ్యోత్స్నకు తెలియకుండానే చిన్ననాడే ఆమెకు పాట అబ్బింది. అక్క ఝాన్సీ సైతం కళాకారిణి కావడంతో చెల్లిని కూడా 10వ ఏట 4వ తరగతిలో ఉద్యమ వేదికలకు పరిచయం చేసింది. ఇప్పుడు జ్యోత్స్న ప్రతిభ రాష్ట్రం దాటింది. ప్రజల హృదయాలను దోచుకునే అన్ని రకాల పాటలు ఆలపిస్తూ ఉర్రూతలూగిస్తోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు ఇతర జిల్లాలలో జరిగిన సభలు, సమావేశాల్లో జ్యోత్స్న తన పాటలతో అందరినీ అలరించింది. సిద్దిపేటలో జరిగిన బహిరంగ సభలో కేసీఆర్‌ను సైతం మంత్రముగ్ధుడిని చేసింది. ఇప్పటి వరకు వందలాది వేదికలపై ప్రదర్శనలు ఇచ్చింది. తెలంగాణ ఉద్యమ సమయంలో అక్క ఝాన్సీ పాట పాడుతుంటే శిరస్సుపై దీపాలు అలంకరించుకుని డ్యాన్స్ చేసి చూపరుల తనవైపు తిప్పుకుంది. ఉద్యమ కళాకారులైన దారా దేవేందర్, గిద్దె రాంనర్స య్య, వరంగల్ శ్రీనివాస్, పొలిశెట్టి సత్యనారాయణ వంటి దిగ్గజాలతో కలిసి పాడి ఔరా అనిపించింది. ఇప్పుడు తెలంగాణ సారథి కళాకారుల బృందంలో పని చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తోంది. హనుమకొండ సారథి బృందానికి నాయకత్వం వహిస్తూ ఎక్కడ ప్రభుత్వ సాంస్కృతిక కార్యక్రమాలు జరిగినా జ్యోత్స్న ఉండాల్సిందేననే గుర్తింపు సాధించింది.



సీపీ అంబర్‌కిశోర్ ఝా చేతుల మీదుగా ఉత్తమ కళాకారిణిగా అవార్డు స్వీకరిస్తున్న జ్యోత్స్న (ఫైల్)

## తండ్రి దాచిన పాత పేపర్లతో ఉద్యోగం

ప్రతాప్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్దనే ఉన్న సమయంలో ఇద్దరు కుమార్తెలు తెలంగాణ ఉద్యమంలో పాల్గొని వేదిక లపైపాటలు పాడారు. ఈ క్రమంలో ప్రచురితమైన పత్రిక కటింగ్‌లను పిల్లలకు తెలియకుండానే మంచం కింద దాచిపెట్టాడు. కొద్దిరోజుల తర్వాత ఇంటి నుంచి వెళ్లిన తండ్రి తిరిగి ఇంటికి రాని సమయంలో.. తెలంగాణ ఆవిర్భావం తర్వాత 2015లో తెలంగాణ ఉద్యమ కళాకారులను పాటల కొలువులకు ఎంపిక చేస్తూ నోటిఫికేషన్ వచ్చింది.మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సారథ్యంలో కళాకారులుగా గుర్తింపు పొంది, ఆధారాలున్న వారు దరఖాస్తు చేసుకోవాలని వెల్లడించారు. కానీ జ్యోత్స్న వద్ద చిన్న ఆధారం కూడా కనిపించలేదు. అక్క పెళ్లికి ఇల్లు సర్దే క్రమంలో తన తండ్రి మంచం కింద దాచిన బిడ్డలు పాల్గొన్న ఆటాపాట లు, ధూం ధాం.. పేపర్ కటింగ్‌లు కనిపించాయి. వాటితో దరఖాస్తు చేసుకోగా అదే యేడు హైదరా బాద్‌లో ఐఏఎస్ శ్రీధర్, కోదండ రామ్ నేరుగా ఇంటర్వ్యూలో పాటలు పాడించి తెలంగాణ సారథి కళాకా రిణిగా ఎంపిక చేశారు.

### అమ్మకు డయాలసిస్

జ్యోత్స్న తల్లి శోభారాణికి ఐదేళ్ల కిందట రెండు కిడ్నీలు పాడైపోయా యి. అక్కకు వివాహం జరిగి హైదరాబాద్‌లో ఉండడంతో జ్యోత్స్నకు అమ్మ భారంగా మారింది. ఉద్యోగం చేస్తూ వేదికపై పాటలు పాడిన తర్వా త.. ఇంటికి వచ్చి తల్లిని రోజు తప్పించి రోజు డయాలసిస్ చేయిస్తోంది. నిరు పేద కుటుంబానికి చిన్నతనంలోనే పెద్దదిక్కుగా మారింది. అయితే నాలుగు నెలలుగా సారథి కళాకారులకు జీతాలు రావడం లేదని, అధికారులు స్పందించి జీతాలు వచ్చే విధంగా చొరవ చూపాలని కోరుతోంది. తన తల్లికి నెలకు 15 రోజుల పాటు డయాలసిస్ చేస్తేనే బతుకుతుందన్నారు. జీతాలు ఆలస్యం చేస్తే తనలాంటి పేద కళాకారుల కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేస్తోంది. అలాగే తనకు సినిమాలు, ప్రైవేటు ఆల్బంలో పాటలు పాడాలనే తపన ఉందని, చిత్ర దర్శకులు, నిర్మాతలు స్పందించి అవకాశం కల్పిస్తే తన కళను నిరూపించుకుంటానని చెబుతోంది. ఆర్థికంగా వెనుకబడి ఉన్న తన కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తే తల్లికి మెరుగైన చికిత్స అందిస్తానని విజ్ఞప్తి చేస్తోంది.

# వ్యాపార కేంద్రంగా వరంగల్

- హైదరాబాద్ తరహాలో అన్ని వసతులు
- వరంగల్ ఎంపీ కావ్య
- హనుమకొండలో లలితా జువెల్లరీ షోరూమ్ ప్రారంభం

హనుమకొండ చౌరస్తా, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ తరహాలో వరంగల్ నగరం వాణిజ్య, వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. హనుమకొండ 10వ డివిజన్ అలంకార్ జంక్షన్ రాయపుర ప్రధాన రహదారిలోని లలితా జువెల్లరీ షోరూమ్‌ను వరంగల్ ఎంపీ కడియం కావ్య, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మేయర్ గుండు సుధారాణిలతో కలిసి షోరూమ్ ఎం.డి. డాక్టర్ ఎం. కిరణ్‌కుమార్ ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ కావ్య మాట్లాడుతూ.. లలితా జువెల్లరీ ఆధ్వర్యంలో బంగారు అభరణాలు సొంతంగా వారి ఫ్యాక్టరీలో తయారు చేసి వినియోగదారులకు అందించడం అభినందనీయమన్నారు. బంగారు ఆభరణాలను నాణ్యతతో పాటు సరసమైన ధరలలో లభించే షోరూముల్లో కొనుగోలు చేయాలని సూచించారు. బంగారానికి, మహిళలకు విడదీయరాని బంధం ఉంటుందని, పేద, మధ్య తరగతి ప్రజలకు సరసమైన ధరలలో అందుబాటులో ఉండే లలితా జువెల్లరీని నగర ప్రజలు సందర్శించి నగలు కొనుగోలు చేయాలని కావ్య సూచించారు.


లలితా జువెల్లరీ షోరూమ్‌లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎంపీ కావ్య, ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. డబ్బులు ఊరికే రావు.. అనే మాట వినబడగానే మహిళలకు గుర్తుకొచ్చేది లలితా జువెల్లరీ ఎం.డి. కిరణ్‌కుమార్ అని గుర్తు చేశారు. బ్రాండెడ్ షోరూమ్‌లు వరంగల్ నగరంలో ఏర్పడడంతో చాలా మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం లభిస్తోందని తెలిపారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ.. ఏదైనా నూతన షోరూమ్‌లను సెలబ్రిటీలతో ప్రారంభించడం అనవాయితీగా వస్తున్న నేపథ్యంలో కిరణ్‌కుమార్ తన బంగారు ఆభరణాల షోరూమ్‌ల గురించి ఆయనే ప్రచారం చేసి ప్రజలకు అత్యంత చేరువయ్యారన్నారు. 20 ఏళ్ల కిందట చెన్నైలో లలితా జువెల్లరీలో బంగారు నగలను కొనుగోలు చేశానని, అప్పటి నుంచి నేటి వరకు నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే సరసమైన ధరలకు బంగారు అభరణాలు అందించడం వారికే సాధ్యమన్నారు. లలితా జువెల్లరీ మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. తక్కువ తరుగు, తక్కువ ధరలలో బంగారు అభరణాలు అందించాలనే ఉద్దేశంతో హనుమకొండలో తమ 57వ జువెల్లరీ షోరూమ్‌ను ప్రారంభించామన్నారు. ప్రారంభ ఆఫర్‌గా బంగారు నగలపై తరుగులో 2శాతం తగ్గింపుతో పాటు వజ్రాభరణాలు క్యారెట్‌కు రూ.6వేల తగ్గింపు ఇస్తున్నామన్నారు. అదేవిధంగా తమ షోరూమ్‌లో సరికొత్త ఫ్రీ అండ్ ఫ్లెక్సీ 11నెలల నగల కొనుగోలు పథకాన్ని ప్రారంభించామన్నారు. ఇతర బంగారు షోరూమ్‌లలో బంగారం కొంటే రైస్ కుక్కర్ ఫ్రీగా ఇస్తామని అఫర్లు పెట్టడం ఏమిటని, దీనిని ప్రజలు గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తమ షోరూమ్‌లో బంగారం నాణ్యత కోసం క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేశామని, సెల్‌ఫోన్‌లో క్యూఆర్ కోడ్ స్కాన్‌చేస్తే బంగారం నాణ్యత తెలిసిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, శ్రీమన్నారాయణ, కాంగ్రెస్ నాయకులు, లలితా జువెల్లరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అంతంతే.!

(5వ పేజీ తరువాయి)

నూతన మునిసిపాలిటీ భవన నిర్మాణం, ఆడిటోరియం నిర్మాణం కోసం అన్నారం రోడ్డులోని పట్టణ ప్రకృతి వనాన్ని తొలగించి ఆ స్థలంలో ఆడిటోరియం నిర్మించేందుకు ప్రతిపాదనలు చేశారు.

**ఎన్నికలా.? ఇన్‌చార్జి పాలనా.!**

2020 జనవరి 27వ తేదీన తొర్రూరు మునిసిపాలిటీ పాలకవర్గం పదవులు చేపట్టింది. ఈనెల 26న దాని పదవీకాలం ముగుస్తుంది. ఇంకా వారం రోజుల వ్యవధి మాత్రమే ఉంది. ఆ తర్వాత ఎన్నికలు వచ్చే వరకు ఇన్‌చార్జిల పాలన కొనసాగుతుంది. 2023 జూన్ నుంచి పట్టణ ప్రగతికి నిధులు రావడం లేదు. ప్రతీనెలా ఆయా మునిసిపాలిటీల జనాభా ప్రకారం రూ.30 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు నిధులు వచ్చేవి. నిధులు నిలిచిపోవడంతో సమస్యలు పేరుకుపోయాయి. రూ.10లక్షల లోపు పనులు చేసిన కాంట్రాక్టర్ల బిల్లులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**రిజర్వేషన్లు మారే అవకాశం**

మునిసిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్లు మారతాయనే ప్రచారం జోరుగా సాగుతుంది. గత ప్రభుత్వం రిజర్వేషన్లు పదేళ్ల పాటు కొనసాగేలా మునిసిపల్ చట్టం తీసుకువచ్చింది. ఐతే, కాంగ్రెస్ ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం రిజర్వేషన్లు మారుస్తూ అసెంబ్లీలో చట్టం తీసుకురావడంతో ఐదేళ్లకోసారి రిజర్వేషన్లు మారే అవకాశం వస్తుందా.! రాదా? అనే ఆశావహులు ఆలోచనలో పడ్డారు. ప్రస్తుతం ఉన్న వార్డుల్లో అభివృద్ధి చేసిన వారు వార్డు మారితే చేసిన వార్డులో అభివృద్ధిని చూసి ఓటు వేయాలని అభ్యర్థిస్తామని చెప్తున్నారు. కాంగ్రెస్‌తో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలు కూడా మునిసిపల్ ఎన్నికలను సవాలుగా తీసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. దీనికి తోడు ప్రస్తుతం తొర్రూరు పట్టణంతో పాటు దుబ్బతండా, ఎర్రసోమ్లాతండా, చెరువుముందు తండా మునిసిపాలిటీ పరిధిలో ఉన్నాయి. అదేకాక కొన్ని గ్రామాలను విలీనం చేసే అవకాశం ఉందనే అపోహలు ఉన్నాయి. ఏది ఏమైనా మునిసిపల్ ఎలక్షన్‌లు జరిగితే ఎంతో ఉత్కంఠంగా మారే అవకాశం ఉంది.

# గౌడ కులస్థులకు న్యాయం చేస్తాం

**• ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**

బయ్యారం, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : ఏజన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గౌడ కులస్తులకు రాజ్యాంగబద్ధంగా అన్ని హక్కులు లభించేందుకు, మైదాన ప్రాంతాల గౌడులకు లభిస్తున్న సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు కృషి చేస్తామని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. ఆదివారం బయ్యారంలో ఏజన్సీ గౌడ కుల హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంతాల్లో గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న గౌడులకు సొసైటీలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఏజన్సీ ప్రాంతాల్లో ఇతర బీసీ సామాజిక వర్గాల వారికి సొసైటీలు మనుగడలో ఉండటం, ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తున్న కారణంగా ఏజన్సీ గౌడులకుసైతం సౌకర్యాలు అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు.



మాట్లాడుతున్న కోరం కనకయ్య

ఏజన్సీ గౌడ కుల రాష్ట్ర కన్వీనర్ నరాటి వెంకన్న, గౌరవ అధ్యక్షుడు గుండ్ల నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ రాజ్యాంగంలో ఆర్టికల్ 342 5వ షెడ్యూల్‌లో పేర్కొనబడిన విధంగా ఏజన్సీ గౌడులకు ఎస్టీ సర్టిఫికెట్లు జారీ చేయాలని డిమాండ్ చేశారు. గౌడుల జీవనోపాధిని కాపాడేందుకు సొసైటీలను పునరుద్ధరించాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాపితంగా ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. జిల్లా గౌడ సంఘం నాయకులు మండా రాజన్న, ఉమ్మగాని సత్యం, బస్వ వెంకటేశ్వర్లు అధ్యక్ష వర్గంగా జరిగిన ఈ సభలో రాష్ట్ర సలహాదారులు కొత్త వెంకటేశ్వర్లుతో పాటు మండల నాయకులు బస్వ శ్రీనివాస్, కందాల వీరన్న, వీరెంకులు, కొత్త వినయ్, బొలగాని పరదేశ్, ఆకుల శ్రీనివాస్, బత్తిని రాంమూర్తి, గండు వెంకన్న పాల్గొన్నారు.

# గ్రామ సభలకు ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్

మహబూబాబాద్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలు కోసం ఈ నెల 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. సర్వే పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి ప్రతిష్టాత్మకంగ నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతుందని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఈ నెల 21 నుంచి 24 వరకు గ్రామ సభల్లో దరఖాస్తులను, ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడ కొత్త రేషన్ కార్డులకు, కొత్త సభ్యుల చేర్పులు, మార్పుల కోసం దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. గతంలో జరిగిన ప్రజా పాలన సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తుల జాబితాల్లో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పో, జడ్పీ సీఈవో పురుషోత్తం, ఆర్డీవోలు గణేష్, కృష్ణవేణి, అధికారులు మధుసూదన్‌రాజు, వెంకటేశ్వర్లు, నర్సింహస్వామి, మరియన్న, ప్రేమ్‌కుమార్, హరిప్రసాద్, విజయనిర్మల పాల్గొన్నారు.



## మున్నూరుకాపులు ఐక్యంగా ఉండాలి

కేసముద్రం, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : మున్నూరుకాపు కులస్థులు ఐకమత్యంగా ఉండాలని మున్నూరుకాపు సంక్షేమ మండల అధ్యక్షుడు చందా గోపి అన్నారు. కేసముద్రం మండలం అమినాపురం ఎంకే కన్వెన్షన్‌లో ఆదివారం ఆ సంఘం వార్షిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవలె ప్రాంతీయ రవాణా అథారిటీ జిల్లా కమిటీ సభ్యునిగా నియామకమైన రావుల మురళీ, బీజేపీ మండల అధ్యక్షునిగా నియామకమైన ఉప్పునూతల రమేష్‌ను సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ముఖ్య సలహాదారుడు తుంపిళ్ల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు నీలం శ్రీనివాస్, వద్దిరాజు దేవేందర్, కముటం స్వామి, సింగంశెట్టి ఏకాంతం, దామరకొండ ప్రవీణ్‌కుమార్; గనె యాదగిరి, గుంజపాడుగు కొమ్మన్న పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణలో సిబ్బంది పాత్ర క్రియాశీలకం

**• మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి**

మహబూబాబాద్ టౌన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : పారిశుధ్య నిర్వహణలో మునిసిపల్ సిబ్బంది పాత్ర క్రియాశీలకమని, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో వారి సేవలు వెలకట్టలేనివని మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి అన్నారు. మహబూబాబాద్ మునిసిపల్ కార్యాలయంలో ఆదివారం పారిశుధ్య కార్మికులకు నూతన దుస్తులు, నిత్యావసర సరుకులు, సేఫ్టీ కిట్స్ పంపిణీ చేశారు. వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, కమిషనర్ రవీందర్, ఫ్లోర్ లీడర్లు చిట్యాల జనార్ధన్, బి.అజయ్‌సారధిరెడ్డి, కౌన్సిలర్లు దండెబోయిన బుజ్జివెంకన్న, పోతురాజు రాజు, బానోత్ హరిసింగ్, బోనగిరి గంగాధర్, డౌలాగర్ శంకర్, కర్నూరపు గోపి, అంబాల శివకుమార్, ఖలీల్, భూక్య రవి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ కరుణాకర్ పాల్గొన్నారు.

## ఇనుగుర్తి మెపా మండల కమిటీ ఎన్నిక

ఇనుగుర్తి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : ఇనుగుర్తి ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (మెపా) మండల కమిటీని ఆదివారం ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి జెట్టి యాకయ్య తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా లింగాల నర్సయ్య, అధ్యక్షుడిగా గుండ్రపల్లి శ్రీను, ప్రధాన కార్యదర్శులుగా గుండ్రపల్లి రవీందర్, గుండా సునిల్, ఉపాధ్యక్షులుగా మల్లం అజయ్, రాజశేఖర్, కార్యవర్గ సభ్యులుగా మాలి రమేష్, చెట్టబోయిన సాయి, మాలి హరీష్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా నూనె రాజశేఖర్, కోశాధికారిగా లింగాల శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు.

## 21న ఏకశిల ఏంజిల్స్ హైస్కూల్లో వక్తృత్వ పోటీలు

**• డీఈవో రవీందర్‌రెడ్డి**

మహబూబాబాద్ టౌన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా), ఎస్‌సీఈఆర్టీ తెలంగాణ, భారతి ఫౌండేషన్ సహకారంతో మహబూబాబాద్ జిల్లాలో 8,9వ తరగతి చదువుతున్న ఆంగ్లంలో నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు ఈ నెల 21న ఏకశిల ఏంజిల్స్ హైస్కూల్లో ఆంగ్ల ఒలంపియాడ్ ఎలక్యూషన్ (వక్తృత్వ) పోటీ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు డీఈవో రవీందర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంగ్లంలో విద్యార్థుల నైపుణ్యాన్ని అంచనా వేయడమే కాకుండ భాష, సాహిత్యం, సమర్థవంతమైన కమ్యూనికేషన్‌పై అవగాహనను పెంపొందించేందుకు ఈ పోటీలు దోహదపడుతాయని చెప్పారు.

## 'మామిడిలో సస్యరక్షణ చర్యలు పాటించాలి'



నర్సింహులపేటలో మామిడితోటను పరిశీలిస్తున్న జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మరియన్న

నర్సింహులపేట, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : మామిడిలో సస్యరక్షణ చర్యలు పాటిస్తేనే.. సీజనల్‌గా వ్యాపించే తెగుళ్లను నివారించి అధిక దిగుబడులు సాధించుకోవచ్చని జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. ఆదివారం నర్సింహులపేట మండల కేంద్రంతో పాటు కొమ్ములవంచ, పెద్దనాగారం, పడమటిగూడెం గ్రామాల్లో పర్యటించారు. మామిడి తోటలను పరిశీలించి సీజనల్‌గా వ్యాపించే చీడ పీడలు, తెగుళ్ల నివారణకు రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. తేనెమంచు, ఆకుమచ్చ పురుగుల నివారణకు సస్యరక్షణ చర్యలు తప్పనిసరన్నారు. శాస్త్రవేత్తలు, అధికారులు ఇచ్చే సలహాలు తీసుకోవాలన్నారు. సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తేనే అధిక దిగుబడులు సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో వినయ్‌కుమార్, ఏఈవోలు, రైతులు ఉన్నారు.

**'మిద్దె తోటల సాగు ఆరోగ్యదాయకం'**

మహబూబాబాద్ అగ్రికల్చర్, (ఆంధ్రజ్యోతి) : మిద్దెతోటల సాగు ఆరోగ్యదాయకమని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని కంకరబోడ్ కృష్ణకాలనీలో బానోత్ సునీత-రామచంద్రు ఇంటిమీద ఉన్న మిద్దె తోటలను సాగు చేస్తుండడంతో జిల్లా ఉద్యాన అధికారి జినుగు మరియన్న వెళ్లి పరిశీలించారు.

## నేటి గ్రీవెన్స్‌సెల్ రద్దు : కలెక్టర్

మహబూబాబాద్ టౌన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : కలెక్టర్ కార్యాలయంలో సోమవారం (నేడు) జరిగే గ్రీవెన్స్‌సెల్‌ను రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26 నుంచి అమలు చేయనున్న సంక్షేమ పథకాలు రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహారభద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అధికారులు ఇంటింటి సర్వేలో ఉన్నారని వివరించారు. దీంతో ఈనెల 20న గ్రీవెన్స్‌సెల్ ఉండదని తెలిపారు. జిల్లా ప్రజలంతా ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

## ఉద్యమకారులకు ప్రాధాన్యత కల్పించాలి

**• జేఏసీ మాజీ కన్వీనర్ డోలి సత్యనారాయణ**

మహబూబాబాద్ టౌన్, జనవరి19 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వ పథకాల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని జేఏసీ మాజీ కన్వీనర్ డోలి సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ,ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్‌రెడ్డిని ఆదివారం కలిసి వినతిపత్రంను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని కోరారు. 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించాలన్నారు. స్వరాష్ట్ర ఉద్యమంలో అసువులు బాసిన ఉద్యమకారుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన వేం నరేందర్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని స్పష్టం చేసినట్లు తెలిపారు.



వేం నరేందర్‌రెడ్డితో డోలి సత్యనారాయణ

## 'సమస్యలపై టీపీటీఎఫ్ పోరాటాలు'

మహబూబాబాద్ టౌన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయుల సంక్షేమకోసమే కాకుండా విద్యారంగ,సామాజిక సమస్యలపై తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) నిరంతరం పోరాడుతుందని ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహారెడ్డి అన్నారు. మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో టీపీటీఎఫ్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో డీఎస్సీ-2024 నూతన ఉపాధ్యాయుల అవగాహన సదస్సును బాలాష్టి రమేష్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించగా, ఆయన మాట్లాడారు. టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి మైస శ్రీనివాస్, విష్ణువర్థన్‌రెడ్డి, చుంచు శ్రీశైలం, ఐలయ్య, సువర్ణ, బొల్లం శ్రీనివాస్, చీకటి ఉపేందర్, టి. రవీందర్, జనార్ధన్, సబియా బాను, చింత శ్రీలత, రామలింగారెడ్డి, బాబురావు, విద్యాసాగర్, విజయ్‌కుమార్, నర్సయ్య, యాదగిరి, బాలాజీ, మనోహర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సైన్స్‌ఫెయిర్‌కు 'బ్లూటూత్ కంట్రోల్ రోబోట్'

మహబూబాబాద్ టౌన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : పుదుచ్చేరిలోని ఓల్డ్‌పోర్టు గ్రౌండ్‌లో ఈనెల 21 నుంచి 26 వరకు నిర్వహించే సౌత్ ఇండియా సైన్స్‌ఫేర్ (ఎస్‌ఐఎస్‌ఎఫ్)కు కేసముద్రం మండలం పెనుగొండ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు వి.గురునాథరావు రూపొందించిన 'బ్లూటూత్ కంట్రోల్ రోబోట్' ఎంపికైంది. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఈనెల 7 నుంచి 9 వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్‌లో ఈ ఎగ్జిబిట్‌ను ప్రదర్శించగా జాతీయస్థాయి సైన్స్ ఫేర్‌కు ఎంపికైంది. ఈ రోబోట్ భౌతికశాస్త్ర సూత్రాలను అర్థం చేసుకునేలా చేస్తోంది. బ్లూటూత్ కంట్రోలర్, అల్ట్రా సోనిక్ సెన్సార్‌లు, సోలార్ ప్యానెల్స్‌ను ఉపయోగించి పునరుత్పత్తి శక్తి వినియోగాన్ని ప్రదర్శిస్తోంది. ఈ రోబోట్ విద్యార్థులకు న్యూట్రన్ రెండవ చలన నియమం, కైనిటిక్ ఎనర్జీ, బలం, ఘర్షణ, సోలార్ ఎనర్జీ, వివిధ శక్తుల మార్పుల అంశాలను సులభంగా అర్థం చేసుకునేలా బోధనోపకరణంగా పనిచేస్తోంది. ఈ ప్రాజెక్టు సైన్స్ టెక్నాలజీ, ఇంజనీరింగ్ మ్యాథమెటిక్స్ విద్యపై ఆసక్తిని పెంచే విధంగా రూపొందించబడిందని గురునాథరావు తెలిపారు. దీనిని జాతీయ సైన్స్‌ఫేర్‌లో ఆయనే ప్రదర్శించనున్నారు. కాగా, సైన్స్ ఉపాధ్యాయుడు డాక్టర్ వి.గురునాథరావు ఇప్పటికి 90కిపైగా జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధనలు సమర్పించారు. జాతీయస్థాయి సైన్స్‌ఫేర్‌కు గురునాథరావు రూపొందించిన ప్రాజెక్టు ఎంపిక కావడంతో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి ఆయన్ను అభినందించారు. రాష్ట్రం నుంచి 10 ఎగ్జిబిట్‌లు ఎంపిక కాగా, అందులో గురునాథరావు రూపొందించిన బ్లూటూత్ కంట్రోల్ రోబోట్ ఒకటని చెప్పారు.



ప్రాజెక్టును ప్రదర్శిస్తున్న సైన్స్ ఉపాధ్యాయుడు వి.గురునాథరావు

## జంగవానిగూడెంలో గడ్డివాము దగ్ధం

కొత్తగూడ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని జంగవానిగూడెంలో ఆదివారం ఈక అశోక్‌కు చెందిన గడ్డివాము ప్రమాదవశాత్తు దగ్ధమైంది. మంటలను గ్రామస్థులు ఆర్పే ప్రయత్నం చేసేలోగా, వాము పూర్తిగా కాలిపోయింది. గడ్డివాములో పడి లేగదూడ మృతి చెందినట్టు బాధితుడు అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు రూ.30 వేలు ఆస్తి నష్టం అయినట్టు బాధితుడు తెలిపారు.

## కారు, లారీ ఢీ : ఇద్దరికి గాయాలు

కురవి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : కురవి శివారు ఏకలవ్య గురుకుల సమీపంలో కారు, లారీ ఎదురెదురుగా ఢీకొనగా.. ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం. నల్లెల్ల నుంచి మహబూబాబాద్ వెళ్తున్న కారును, మహబూబాబాద్ నుంచి ఖమ్మం వెళ్తున్న లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారులో ఉన్న నల్లెల్ల సూర్యతండాకు చెందిన గుగులోతు జతిన్, నాందేడ్‌కు చెందిన అజిత్‌సింగ్‌లకు గాయాలయ్యాయి.

## 160 కిలోల బెల్లం పట్టివేత

కేసముద్రం, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : కేసముద్రం స్టేషన్ బ్రహ్మంగారిగుడితండా సమీపంలో ఆదివారం తెల్లవారుజామున గూడూరు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి ఒక స్కూటీ, ఐదు లీటర్ల గుడుంబా, 160 కిలోల బెల్లం, 20 కిలోల పటికలను సీజ్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ ఎన్.భిక్షపతి తెలిపారు. ఈ తనిఖీల్లో ఒక కేసు నమోదుతో పాటు ఇద్దరిని అరెస్టు చేసినట్లు చెప్పారు. ఆయన వెంట ఎస్ఐ రాజేశ్వరీ, సిబ్బంది పాల్గొన్నారు.

## మరసం అడ్‌హాక్ కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ టౌన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ రచయితల సంఘం (మరసం) జిల్లా అడ్‌హాక్ కమిటీని ఎన్నుకున్నారు. మానుకోట పట్టణంలో ఆదివారం సంఘ సభ్యులంతాసమావేశమై అడ్‌హాక్ కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్‌గా చింతకుంట్ల కుమారస్వామి, కో కన్వీనర్‌గా డాక్టర్ మద్దెర్ల రమేష్, సభ్యులుగా వేముల రవీందర్, పింగళి శ్రీనివాసరావు, సామ సత్యం ఎన్నికయ్యారు. ఇందులో సంఘ బలోపేతం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సభ్యులంతా చర్చించి, పలుకీలక నిర్ణయాలు తీసుకున్నారు.



కుమారస్వామి
జిల్లా కన్వీనర్

## మద్దతు ధరల చెల్లింపు చట్టం చేయాలి

**• ఏఐసీటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మొగిళి**

కేసముద్రం, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : రైతుల పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కేంద్రం మద్దతు ధరల చెల్లింపు చట్టాన్ని చేయాలని అఖిలభారత కార్మిక సంఘాల కేంద్రం(ఏఐసీటీయూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రిపెల్లి మొగిళి డిమాండ్ చేశారు. కేసముద్రం విలేజిలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన ధరలోటు చెల్లింపు పథకాన్ని(పీడీపీఎస్) రద్దు చేయాలని కోరుతూ ఆదివారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి రైతులకు మద్దతుధర ఇవ్వకుండా ఎగ్గొంటేందుకు పీడీపీఎస్‌ను కేంద్రం అమలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. గ్యాస్ సబ్సీడీ మాదిరిగానే పీడీపీఎస్ కూడా రైతులను మోసం చేసేందుకేనని విమర్శించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జాటోత్ బిచ్యానాయక్, నిమ్మల హరికృష్ణ, ఎలగలబోయిన రాంచంద్రు, దయ్యాల కుమారస్వామి, సుంకరబోయిన ఐలయ్య, గూబ సమ్మయ్య, కందుకూరి రమేష్ పాల్గొన్నారు.



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళం

చిన్నగూడూరు, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులుగా 1987-88వ సంవత్సరంలో చిన్నగూడూరు హైస్కూల్ నందు పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో 37వ వసంతాల వేడుకను ఘనంగా జరుపుకున్నారు. నాటి గురువులు చంద్రమౌళి, యాదగిరి, సారంగపాణిలను క్షీరాభిషేకంతో స్వాగతం పలికి, సరస్వతి విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన చేసి సత్కరించి, గురువులకు సన్మానం చేశారు. దివంగత గురువులు, మిత్రులను స్మరించుకుని రెండు నిమిషాలు మౌనం పాటించారు. నాటి స్మృతులను గుర్తు చేసుకొని, అనుభవాలను చెప్పుకొని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు డీఎస్ వెంకన్న, గాడిపెల్లి శ్రీహరి, నెహ్రూ, జంపాల చక్రధర్, జెట్టి వెంకన్న, డోనికెని వెంకన్న, శ్రీలత, పొన్నం రమేష్, దొంగరి నర్సయ్య, దేశగాని రమేష్, కోనం రమేష్, వీరనారాయణ, శ్రీదేవి, కృష్ణవేణి, నాగరాణి, వరలక్ష్మి, యాదగిరి, కాంతారావు, కిస్టు, మంగిలాల్ పాల్గొన్నారు.

**● గార్లలో..**



జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

గార్ల, (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1997-1998 విద్యా సంవత్సరంలో చదివిన విద్యార్థులు ఆదివారం ఆనందోత్సవాల నడుమ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చదువుకున్న రోజుల్లో ఉపాధ్యాయులు చెప్పిన విద్యాబోధనలు, గుర్తు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో ఉపాధ్యాయులు జ్యోతి, శారద, రామన్న, వజ్రం నాగేశ్వరరావు, ఎడ్ల అప్పయ్య, వెంకటేశ్వర్లు, విద్యార్థులు కట్టా రమేష్, వధూద్, కొండల్‌రెడ్డి, వెంకటప్రసాద్, హేమలత, అరుణకుమారి, శైలోజ, అనిత, భారతి, హరిబాబు, ఉపేందర్, షబ్బీర్, రవి, నర్సింహరావు పాల్గొన్నారు.

## కార్పెంటర్ల జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

నెహ్రూసెంటర్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : కార్పెంటర్ల అసోసియేషన్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహబూబాబాద్ ఓసీ క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఆవుల సీతయ్య, ప్రధాన కార్యదర్శిగా దొంతు నరేష్, కోశాధికారిగా మహ్మద్ ఖాజా, మరికొంతమందిని జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. అనంతరం వారి ఎన్నికకు సహకరించిన ప్రతీసభ్యుడికి నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయస్థాయి తెలుగు నాటకోత్సవాలు

తొర్రూరు, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : జాతీయ స్థాయి తెలుగు ఆహ్వానిత నాటకోత్సవాలను తొర్రూరులో నిర్వహిస్తున్నట్లు తొర్రూరుకు చెందిన చైతన్య కళా సమాఖ్య అధ్యక్షుడు మన్నూరు ఉప్పలనారాయణ ఆదివారం ప్రకటనలో తెలిపారు. మార్చి 10 నుంచి 14వ తేదీ వరకూ 13వ జాతీయ స్థాయి తెలుగు ఆహ్వానిత నాటక పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కళాకారులు, కవులు, కళాభిమానులు నాటకాలను, కవులను ప్రోత్సహించేవారు సహకరించాలన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో నష్టం

నర్సింహులపేట, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : ముంగి మడుగులోని ఓ ఇంటిలో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లోని సామగ్రి దగ్ధమైన ఘటన ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన డప్పుకాటి వాసుదేవ్ కుటుంబసభ్యులతో కలిసి మహబూబాబాద్‌లోని శుభ కార్యానికి వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించడంతో ఇంటోని టీవీ, ఏసీ, ఫ్యాన్‌లతో పాటు ఎలక్ట్రికల్ సామగ్రి, పిల్లల బుక్స్, సర్టిఫికేట్లు పూర్తిగా దగ్ధమై సుమారుగా రూ.2లక్షలు నష్టం జరిగినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్సై ఎం.సురేష్ సిబ్బందితో ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## రోడ్డు భద్రతా వారోత్సవాలు

తొర్రూరు, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు భద్రతా వారోత్సవాలపై తొర్రూరు ఆటో డ్రైవర్లకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్ పోస్టర్‌లు ఆవిష్కరించారు. ఎస్సై ఉపేందర్ మాట్లాడుతూ తప్పనిసరిగా భద్రతా నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు. హెల్మెట్, సీట్ బెల్టు ధరించి డ్రైవింగ్ చేయాలన్నారు. నియమాలు పాటించకుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నవీన్ కుమార్, తమ్మి రమేష్, శ్రీనివాస్, సరేష్, శంకర్ తదితరులు ఉన్నారు.


## ఠాణాలో ఎంఆర్‌పీఎస్ నాయకుల ఫిర్యాదు

కేసముద్రం, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : ఎంఆర్‌ఎస్‌పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగపై మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రాంమూర్తి చేసిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎం ఆర్ పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము నాగరాజు ఆధ్వర్యంలో కేసముద్రం పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పీ జిల్లా నాయకుడు కంటిపూడి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ 30 ఏళ్లుగా వర్గీకరణపై అలుపెరగని పోరాటం చేస్తున్న కృష్ణమాదిగను బెదిరించే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన రాంమూర్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. సంఘం నాయకులు పాల్గొన్నారు.



పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

సదా మీ సేవలో
దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!



ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు.
బ్రాంచ్ మేనేజర్ ఖమ్మం
మహబూబాబాద్ (ఏ.సీ.ఓ) 9985432327
మహబూబాబాద్ (ఎస్.ఆర్) 9491825628
తొర్రూర్. (ఎస్.ఆర్) 8500585626
డిప్యూటి సర్క్యులేషన్ మేనేజర్, ఖమ్మం 9985411350

WALK - IN - INTERVIEW
ఆంధ్రజ్యోతి దినపత్రికలో పనిచేయుటకు నిరుద్యోగ యువకులకోసం ఈ క్రింది ఉద్యోగ అవకాశాలు కలవు. కాబట్టి అర్హత కలవారు ఇంటర్వ్యూలకు హాజరుకాగలరు.
ఆంధ్రజ్యోతి
అసిస్టెంట్ సర్క్యులేషన్ ఆఫీసర్ (ACO)
భద్రాచలం
డివిజన్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ (SR's)
అశ్వారావుపేట, మధిర, కొత్తగూడెం, మణుగూరు
అభ్యర్థి తన డివిజన్ పరిధిలోని ఏజెంట్లను, సేల్స్ టీమ్స్‌ను కో-ఆర్డినేషన్ చేస్తూ మంచి రిజల్ట్ వచ్చేవిధంగా పని చేయవలసి ఉంటుంది. అభ్యర్థి కనీస అర్హత ఇంటర్ మరియు సేల్స్ రంగంపై ఆసక్తి కలిగి ఉండవలెను. అర్హత, అనుభవాన్ని బట్టి వేతనం నిర్ణయించబడును.
పై అర్హతలు గల అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరుకాగలరు
ఇంటర్వ్యూ తేది: 20-01-2025 ఉ॥ 10:00 నుండి మ॥ 2 గంటలు వరకు
ఇంటర్వ్యూ స్థలము : డిప్యూటి సర్క్యులేషన్ మేనేజర్ ఆంధ్రజ్యోతి కార్యాలయం.
ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, ప్లాట్ నెం: 112 ఇండస్ట్రియల్ ఏరియా ఖానాపురం హావేలి, శ్రీ అభయ వేంకటేశ్వరస్వామి గుడి రోడ్డు, ఖనాపురం, ఖమ్మం
సెల్: 9985411350